తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
30 మార్చి 2025
పేజీలు : 8

# షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**◆ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) : జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ , డిసిపి , ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ కే లక్ష్మీనారాయణ, కుత్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100% పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, గోదావరిఖని ఏ.సి.పి రమేష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమత.. ఆత్మీయత

**మతసామరస్యానికి ప్రతీక రంజాన్..**

**కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ..**



**రాయికల్ మార్చి 29(జనం సాక్షి):**
ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి అతీతంగా రంజాన్ మాసం నెల సమత ...ఆత్మీయత కనిపిస్తోందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మున్ను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు పండ్లు అందించి ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజన్ మాసమని అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు. సుమారు 600మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మున్ను, జంగిలి కిషోర్ లను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, మైనార్టీ నాయకులు షాకీర్,మసూద్,మోభిన్,బాబా,ఖలీల్,శంశీర్,నబి సాబ్, ముజాఫర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,

## మత సామరస్యానికి ప్రతీక

# ఇఫ్తార్ విందు

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, మార్చి 29 (జనంసాక్షి):**
ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని పేర్కొన్నారు.



# కాలం చెల్లిన మందులు లభ్యం..

## తమ ఆసుపత్రివి కావంటున్న వైద్యుడు..



**పెద్ద కొడప్గల్ మార్చి 29 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి భవనం వెనుకాల సంధిలో పశు వుల్లో గాలికుంటు వ్యాధి (%ఖీశీశ్రీ ఖఅం వీశీబ్ష్ణ ఎఱంమ్ఖుంవ%) రాకుండా నివారణకు ఉపయోగించే కాలం చెల్లిన టీకాలు కుప్పలుగా దర్శనమిచ్చాయి. సెప్టెంబర్ 2024 నాటికే కాలం చెల్లిన పదుల సంఖ్యలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల డబ్బాలు కనిపించడంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వైద్యులు ఇష్టానుసారంగా వస్తూ వెళ్తున్నారని, వారంలో ఒకటి రెండు రోజులు తప్ప మిగతా రోజులు కనిపించడని, ఫోన్ చేస్తే నాకు వేరే ఆసుపత్రికి ఇన్చార్జి ఉందని సమాధానం ఇస్తారని పలువురు ఆరోపిస్తున్నారు. పశు వైద్యులు సరిగ్గా విధులకు హాజరై పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చుంటే ఇలా కాలం చెల్లేవి కావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేయాలని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పశు వైద్యులు డా. మణికుమార్ వివరణ:**
అవి తమ ఆసుపత్రికి సంబంధించిన మందులు కావని, బయట నుంచి గుర్తు తెలియని వ్యక్తులు తెచ్చి వేశారని తెలిపారు. ఈ టీకాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాదు ప్రైవేట్ లో కూడా అందుబాటులో ఉంటాయని, అవి సుమారు రెండు నుంచి మూడు సంవత్సరాల క్రితం టీకాలు అని సమాధానమిచ్చారు. జిల్లా అధికారులు ఆసుపత్రికి వచ్చినప్పుడు చూపించడం జరిగిందని తెలిపారు.

**జనంసాక్షి రిపోర్టర్:**
ఈరోజు (శనివారం) ఆసుపత్రికి వస్తున్నారా..?

**డాక్టర్ మణికుమార్:** ఆన్ డ్యూటీ లో ఎక్స్ప్లనేషన్ లెటర్ జేడీ సర్ కి ఇవ్వడానికి వెళుతున్నాను. పెద్ద కొడప్గల్ కి ఈరోజు రాలేను. పెద్ద కొడప్గల్ నుంచి కామారెడ్డి సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, సమయం అధికం అవుతుందని నేరుగా జిల్లా పశు వైద్య అధికారి వద్దకి వెళ్తున్నాను.

**జిల్లా పశు వైద్య అధికారి:- సంజయ్ కుమార్**
ఈరోజు (శనివారం) పెద్ద కొడప్గల్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ మణికుమార్ కార్యాలయానికి రాలేదని తెలిపారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.







## కేశవపట్నం వారసంత వేలంపాట

**శంకరపట్నం మార్చి 29 జనంసాక్షి**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం వారసంత వేలంపాటను గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో ఈ బహిరంగ వేలంపాటలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆశావాహులు పదివేల రూపాయల డిపాజిట్ తో వేలంలో పాల్గొన్నారు. ఇందులో అధిక మొత్తం పాడిన సముద్రాల సంపత్ కు రూ. 4. 11 లక్షలకు వారసంత హక్కులను దక్కించుకున్నాడు.

## త్వరలో కోనుగోలు కెంద్రలు ప్రారంభం చైర్మన్ తల రాణి



**ముస్తాబాద్ మార్చి 29 జనంసాక్షి**
మండల కేంద్రంలోని. పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు ఆధ్వర్యంలో మండలంలోని 23 కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభించడానికి. ఐకెపి సెంటర్లకు తర్పాలెన్స్ కాంటాలు ప్యాడి క్లీనర్లు మాచర్ మీటర్లు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా చైర్మన్ రాణి మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామాల రైతులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు రైతులు సమయపాలన ప్రతి ఒక్క రైతుకి వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుంది. పూర్తిగా ఆరబోసి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తీసుక రావాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూల్ల లో రాష్ట్రంలో 7వ స్థానం

**వీర బుచ్చయ్య (జిల్లా పంచాయతీ శాఖ అధికారి)**



పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాలలో ప్రతి గ్రామంలో ఇంటి పన్ను బకాయలు చెల్లింపులో భాగంగా ఇప్పటివరకు (6) ఆరు కోట్ల 92 లక్షలు వసూలు అయ్యాయని జిల్లా పంచాయతీ శాఖ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు కోట్లు డిమాండ్ ఉండగా, ఆరు కోట్ల వరకు పూర్తయ్యాయని పెండింగ్ లో 28 లక్షలు ఉన్నాయని అవి ప్రభుత్వ వివిధ శాఖల కార్యాలయంలో బిల్లు, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్ల బిల్లులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా ఏడవ స్థానంలో నిలిచిందని ఉన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి

కరీంనగర్ బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) : శనివారం రోజు తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం లో కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదలు కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తర్వాత స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం, మిగతా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటితో 43 సంవత్సరాలు పూర్తి చేసుకునీ 44వ సంవత్సరం లోకి అడుగు పెట్టిన సందర్భంగా వారికి తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం తరపున జోహార్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే ఆశయాలపై పురుడు పోసుకుందని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు పెట్టడం జరిగిందని అది చూసి చలించిపోయిన అన్న ఆత్మగౌరవం కోసం



హైదరాబాద్ నడిబొడ్డున తెలుగుదేశం పార్టీనీ స్థాపించడం జరిగిందన్నారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతమై ముందుకు సాగుతూనే ఉంది. 2020 వల్ల జరిగిన అభివృద్ధి హైదరాబాదులో కనిపిస్తుంది. విజన్ 2047 నాటికి భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచాలనే ఆశయంతో చంద్రబాబు నాయుడు కృషి చేశారని తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా తెలుగుదేశం పార్టీ జెండా ఈ జెండా మోస్తున్న నాయకులకు, కార్యకర్తలకు సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. గ్రామస్థాయి నుండి టిడిపిని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వం తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక కార్యకర్త సైనికుడిలా, ఆత్మగౌరవంతో ముందుకు




పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ కల్యాడప్పు ఆగయ్య, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం , మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, సందే బోయిన రాజేశం, ఎరవెల్లి రవీందర్, రొడ్డ శ్రీధర్, బోలుమల్ల సదానందం, రొడ్డ శ్రీనివాస్, నందాల శివ, లొంక భాస్కర్, ఎర్రవెల్లి వినీత్, కొమ్మెర నరేందర్ రెడ్డి, ఆకుల కాంతయ్య, మేకల రాజమల్లు, నరేందర్ దత్తు, కల్లేపల్లి అబ్రహం, బోడిగేమల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పాలు, పండ్లు, మందులు వితరణ

**కరీంనగర్, మార్చి 29 (జనంసాక్షి) :**
శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దక్షిణ కాశిగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పుణ్య క్షేత్రం లో ఉగాది పండుగ పురస్కరించుకొని దర్శనం కు వస్తున్న భక్తులకు పాలు, పండ్లు, ఔషాద, వాటర్ అందిచడం జరిగిందని జనగామ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ వ్యవస్థపాక సభ్యులు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ... దర్శనం క్యూ లైన్ లో పిల్లలకు పాలు, వృద్ధులకు ఏ ఇబ్బంది కలగకుండా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు జనగాం శ్రీనివాస్, తెలు శ్రీనివాస్, విగ్నేష్ , కళ్యాణ్, ట్రస్ట్ సభ్యులు దుస్స సాగర్, జనగాం శ్రీనివాస్, రంజిత్, బత్తిని శ్రీధర్, రమేష్, శ్రీనివాస్, బన్నీ సాగర్, సత్యం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ వారి అద్వర్యం లో అన్నదాన కార్యక్రమం**
ఏన్కతల గ్రామంలో శనిశ్వర ఆలయం లో అన్న సంతర్పన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ వ్యవస్థాపకులు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ... దర్శనం కు వచ్చే భక్తులకు క్యూ లైన్ లో చల్లని వాటర్, మజ్జిక తోపాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు సుమారుగా 20 వేల కు పైగా భక్తులకు అన్న సంతర్పణ చేయడం జరిగింది. ఆలయం ఈవో , అర్చకులు, పోలీస్ సిబ్బంది, మా ట్రస్ట్ సభ్యులకు పూర్తి సహాయం అందిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా నుండి ట్రస్ట్ వ్యవస్థాపకులు జనగాం శ్రీనివాస్, సిద్ధా రామ్మూర్తి, తెలు శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు దుస్స సాగర్, జనగాం శ్రీనివాస్, మొలుగురి శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు సభ్యులు పాల్గొన్నారు.






లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా రేకుర్తి కంటి ఆసుపత్రి సమీపంలో గల ముస్లిం కుటుంబాలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ రంజాన్ లో భక్తి శ్రద్ధలతో ఉపవాసం చేసి అందరు అందరు కలిసిమెలిసి ఉండాలని మంచి వాతావరణంలో పండగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు, లయన్ ఏదుల్ల రాజశేఖర్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, డైరెక్టర్లు లయన్ గోనె చంద్రారెడ్డి, లయన్ ఆరెపెల్లి సంపత్, యాకుబ్, హుస్సేన్, అబ్దుల్లా, ఇబ్రహీం, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# సమత.. ఆత్మీయత

మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,నరేష్, నాగరాజు,రాకేష్ నాయక్,రాజేష్,గుమ్మడి సంతోష్, మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# శనివారం అమావాస్య.. పోటెత్తిన భక్తజనం..

**అష్టముఖి కోనేరులో పుణ్యస్నానాలు**

**స్వామివారిని దర్శించుకున్న జిల్లా జడ్జి**

**భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ ఈవో**

**గతం కంటే ఈసారి పెరిగిన భక్తుల తాకిడి**







**ఎడపల్లి, మార్చి 29 ( జనంసాక్షి ) :**
దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంకు శనివారం అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో అష్టముఖి కోనేరు వద్ద స్నానమాచరించి కోనేరు చుట్టూ నవధాన్యాలతో ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. మూలవిరాట్ దర్శనం కోసం భక్తులు బారులు తీరగా ఈ మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సి నాయకం రాములు భారీకేడ్లను ఏర్పాటు చేయడంతో పాటు కోనేరు వద్ద కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి చర్యలు తీసుకున్నారు. ప్రతి భక్తుడు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఉండేం దుకు క్యూలైన్ ను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతిని సైతం కల్పించడం జరిగింది. ఈ మేరకు జిల్లా జడ్జి కుంచాల సునీత కుటుంబ సభ్యులు, బోధన్ జడ్జి శేష తల్ప సాయిలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అలాగే బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఇన్చార్జి రూరల్ సీఐ కృష్ణ , ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో మొదటి దశలోనే పోలీసులు వాహనాలను పార్కింగ్ స్థలంలో వదిలే విధంగా చర్యలు తీసుకున్నారు. తద్వారా భక్తులు కాలిబాటన ఆలయకు చేరుకోవడంతో ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో సైతం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆలయం కింద భక్తులకు అల్పాహారాన్ని స్నేహితులు అయిన సిరికొండ వెంకన్న, కొండ నాగేందర్, పుప్పాల గణేష్, మేక నరసయ్య, నార్ల రమేష్ లు సుమారు 6 వేల మంది భక్తులకు అల్పాహారాన్ని అందించారు. గతంలో కంటే కనివిని ఎరుగని రీతిలో ఈసారి భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో ఎండోమెంట్, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడం కొసమెరుపు.



## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మాజీ ఎంపీపీ

మంథని, (జనంసాక్షి):
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో శనివారం పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబును ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ, ఆది వరాహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇనగంటి ప్రేమలత జగన్నాథ రావు, వారి తనయుడు, యువ నాయకుడు ఇనగంటి రామారావు లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మాజీ ఎంపీపీ

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కమాన్ పూర్ ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.





## జయవరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**వేములవాడ గ్రామీణం, మార్చి 29 (జనంసాక్షి):**
వేములవాడ గ్రామీణ మండలం జయవరం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కుల మతాలకతీతంగా గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని, వివక్షత లేని సమాజం కొరకు అందరూ కృషి చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మారుతీ, ఎం పి ఓ రమేష్, మండల గిర్దావార్ బాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు ఉగాది సంబురాలు

వేములవాడ గ్రామీణం, మార్చి 29 (జనంసాక్షి):
వేములవాడ గ్రామీణ మండలంలోని ఎంపీపీ ఎస్ నూకలమర్రితో పాటుగా పట్టణంలోని ఎంపీపీఎస్ న్యూ అర్బన్ కాలనీ, కృష్ణవేణి, హంసిని పాఠశాలల్లో శనివారం ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర విశేషాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. నూతన సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో నూతనోత్తేజం, కొత్త వెలుగులు నింపాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పాఠశాలలో ఉగాది పచ్చడి తయారు చేసి, విద్యార్థుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ప్రసాద్, సంతోష్, వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఘనంగా ఉగాది వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, మార్చి 29,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హనుమాండ్లు మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు నూతన సంవత్సర ఉగాది ప్రత్యేకత, పంచాంగ శ్రావణం, షడ్రుచుల మిళితమైన ఉగాది పచ్చడి గురించి దాని ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, సౌజన్య, రాజు, నదియా, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గ్రూపు 2 లో హరిదాస్‌నగర్‌వాసికి రాష్ట్ర 125వ ర్యాంక్

**ఎల్లారెడ్డిపేట, మార్చి 29,(జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన చిర్రం మహేష్ గ్రూపు 2లో రాష్ట్ర 125వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.మహేష్ తల్లి మల్లవ్వ, తండ్రి అంజవ్వలు వ్యవసాయం చేసుకుంటు జీవిస్తారు. సోదరుడు చిర్రం నాగరాజు ప్రోత్సహంతో మహేష్ కష్టపడి చదువుకోవడం జరిగింది. పాఠశాల స్థాయి ఎల్లారెడ్డిపేట మండలంలో, ఇంటర్మీడియట్ సిరిసిల్ల పట్టణంలో, హైదరాబాద్‌లో ఎంఏ జర్నలిజం పూర్తి చేసి ఇప్పటి వరకు మూడు ఉద్యోగాలు సాధించడం జరిగింది. మహేష్ గతంలో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించి విధులు నిర్వహించాడు. ప్రస్తుతం రెవెన్యూశాఖలో సీనియర్ అసిస్టేంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రూపు 2లో ఉద్యోగం సాధించిన చిర్రం మహేష్‌ను గ్రామస్తులు, పలువురు అభినందిస్తున్నారు.

### రంజాన్ తోఫాలను అందించిన ఎన్ఆర్ఐ ఖాజా

బోధన్, మార్చి 29 ( జనంసాక్షి ) :



సాలూర మండలం జాడి జమాల్ పూర్ గ్రామంలో శనివారం బోధన్ పట్టణం తీర్ గల్లికీ చెందిన ఎన్ఆర్ఐ ఖాజా పేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగ సందర్భంగా 20 కుటుంబాలకు రంజాన్ తోఫాలను గ్రామానికి చెందిన షేక్ మజర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా షేక్ మజర్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల నుండి ఎన్ఆర్ఐ ఖాజా తన సొంత ఖర్చులతో పేద ప్రజలకు సహాయం అందించడం అభినందనీయమని అన్నారు, ఖాజా వారి సోదరులు మహమ్మద్ ఇబ్రహీం, ఇంజనీర్ అస్లాం, అల్మాస్ లకు గ్రామ ముస్లిం మైనారిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయక్ అలీ, షేర్ ఖాన్, రసూల్, మహబూబ్ ఖాన్, మౌలానా, ఖరామత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన బోధన్ క్లబ్ సభ్యులు

బోధన్, మార్చి 29 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలోని రాకాసిపేటలో గల బోధన్ క్లబ్ ఆస్తి పన్నును శనివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాత కు క్లబ్ సభ్యులు అందించారు. ప్రభుత్వం ఆస్తి పన్నుపై 90 శాతం రాయితీ ఇవ్వడంతో బోధన్ క్లబ్ చెల్లించాల్సిన 19 లక్షల 99 వేల 252 రూపాయలను క్లబ్ సభ్యులు రుద్ర సత్యనారాయణ, షిండే తోపాటు పలువురు బోధన్ సబ్ కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ ఉన్నారు.



# ఐఐటీ, నీట్ అండ్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పోటీల్లో ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థుల విజయం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 29 (జనం సాక్షి)** ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను నిరూపించుకుని, ఐఐటీ, నీట్ అండ్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పోటీల్లో విశేష విజయాలను సాధించారు. ఏకలవ్య అకాడమీ వార్షిక స్కూల్ అవార్డ్స్ మాదాపూర్, హైదరాబాద్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్కిడ్స్ విద్యార్థులు అపూర్వమైన ఘనతను సాధించారు. ఏడవ తరగతికి చెందిన డి. సహస్ర మరియు నాలుగవ తరగతికి చెందిన డి. యోగిత రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని. అదనంగా ఉందని ఆరవతరగతికి చెందిన, ఆర్. తమన్న , తొమ్మిదవ తరగతికి చెందిన జి. ప్రగ్యశ్రీ, మరియు పి. సాయికృష్ణ ప్రియ 8వ తరగతి మెడల్స్ గెలుచుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను స్వామి బోధామయానంద, అధ్యక్ష మహారాజ్, రామకృష్ణ మఠం, మరియు విజయ్ రంగినేని మాజీ సీఈఓ, టెక్ మహీంద్రా బిపిఒ గార్లు అందజేసి, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంలో పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ సిహెచ్. గోవర్ధన్ రెడ్డి మరియు డైరెక్టర్ మర్రి సదాశివరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రుల కృషిని అభినందించారు. నాణ్యతమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను అకాడమిక్ మరియు పోటీ పరీక్షల విజయానికి ప్రోత్సహిస్తూ, ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యారంగంలో కొత్త రికార్డులను నెలకొల్పుతోందన్నారు. ఆర్కిడ్స్ హై స్కూల్ భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దుతున్న సంస్థ అని కొనియాడారు.

## జప్తి జాన్కంపల్లి బిడ్డలకు జవాన్ ఉద్యోగాలు



**నాగిరెడ్డిపేట,మార్చి 29 (జనంసాక్షి)..** మండలంలోని జప్తి జాన్కంపల్లి బిడ్డలకు జవాన్ ఉద్యోగాలు. జప్తి జాన్కంపల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డలు జోడు సాయిబాబా,మంగ ప్రశాంత్ ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దానితో గ్రామంలో పలువురు సంతోషం వ్యక్తం చెందుతున్నారు. చిన్నప్పటినుండి వ్యవసాయ పనుల్లో చేదోడుగా వాదోడుగా ఉంటూ తల్లిదండ్రులకు ఎంతో ఆసరాగా నిలిచారు. దాంతోపాటు మంచి చదువును అభ్యసించారు. దేశంపై మక్కువతో ఆర్మీ ఉద్యోగానికి ఎన్నికయ్యారు. గ్రామంలోని విద్యార్థులకు యువకులకు ఆదర్శంగా నిలిచారు. గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలుతో పాటు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు. గ్రామంలోని యువకులు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ, ఏ పిలో 15 నూతన బ్రాంచీలను ఏర్పాటు కు కృషి



జగిత్యాల బ్యూరో, మార్చ్ 29,(జనం సాక్షి ) 2000 లో జగిత్యాల కేంద్రంగా ప్రారంభించబడిన ది గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకు, నేటికి రూ?1779. 15 కోట్ల డిపాజిట్లు, రూ.ఎ 1339.55 కోట్ల ఋణనిలువ కలిగి రూ?3118.70 కోట్ల వ్యాపారాన్ని సాధించి 7,88,304 మంది ఖతాదారుల మన్ననలతో, మల్టిస్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకుగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 62 బ్రాంచీలతో సేవలందిస్తున్నామని, గత 24వ సంవత్సరాలుగా, మీ గాయత్రి బ్యాంకు సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా, ప్రజల ఆదరాభిమానాలతో దినదినాభివృద్ధిచెందుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకోగలిగాము. ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటి వరకు 26 నూతన బ్రాంచీలను ప్రారంభించుకొని, మరో 6 బ్రాంచీలను కలిగియున్న యాదగిరి లక్ష్మి నరసింహస్వామి బ్యాంకును విలీనం చేసుకోవడం ద్వారా మొత్తం 62 బ్రాంచీలను కలిగి ఉండగా మరో 4 బ్రాంచీలు ఎప్రిల్, మే మాసంలలో ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నాము. తద్వారా 66 బ్రాంచీలతో, సమగ్ర పర్యవేక్షణ కోసం 5 రీజియన్లుగా విభజించి వాటికి అనుభవం గల అధికారులను రీజియన్ మేనేజర్ లుగా నియమించడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూరాబోవు ఆర్థిక సంవత్సరం అనగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు నూతనంగా మరో 15 బ్రాంచీలను ఏర్పాటుచేయుటకు అనుమతించడం జరిగింది. ఇట్టి 15 బ్రాంచీలను 2026 మొదటి అర్ధవార్షికంలోగా ప్రారంభించుటకు మేనేజ్మెంట్ కృతనిశ్చయంతో ఉంది. తద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి మొత్తం 81 బ్రాంచీలతో బ్యాంకింగ్ సేవలను అందించబోతున్నందుకు సంతోషిస్తున్నాము. ఇట్టి బ్రాంచీల నెట్వర్క్ దక్షిణ భారతదేశంలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో అత్యధిక బ్రాంచీల నెట్వర్క్ మొదటి స్థానంలో నిలిచామని,

2025-26 ఆర్థిక సంవత్సరానికి అనుమతించబడిన నూతన బ్రాంచీల వివరములు
తెలంగాణ రాష్ట్రంలోనిజగిత్యాల జిల్లా యందు: కొడిమ్యాల,నిజామాబాద్ జిల్లా యందు: బోధన్, మోర్తాడ్,హన్మకొండ జిల్లా యందు: పరకాల,వరంగల్ జిల్లా యందు: నర్సంపేట్ ఖమ్మం జిల్లా యందుబీ సత్తుపల్లి, మధిర, వైరా,నల్గొండ జిల్లా యందు: నల్గొండ, మిర్యాలగూడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా యందు: మంగళగిరి, తెనాలి, పొన్నూరు
పల్నాడు జిల్లా యందు: సత్తెనపల్లి, పిడుగురాళ్ళ
మొత్తం 15 బ్రాంచీలలో 10 బ్రాంచీలు తెలంగాణాలో, 5 బ్రాంచీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలలో ఏర్పాటు 'చేయబోతున్నాము. ఇట్టి 81 బ్రాంచీలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేయడానికిగాను మరో రెండు రీజియన్లను ఏర్పాటుచేయాలని యోచిస్తున్నాము. 2000 సం.ఎలో ప్రారంభించబడిన మన గాయత్రి బ్యాంకు 2025 వ సంవత్సరంతో 25 సంవత్సరాలతో సిల్వర్ జూబ్లీ సంవత్సరాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా 444 రోజులకు 8.80% వడ్డీతో, సిల్వర్ జూబ్లీ ప్రత్యేక డిపాజిట్ పథకమును తేదీ: 17-09-2024 న ప్రవేశ పెట్టడం జరిగింది. ఇప్పటివరకు ఈ పథకం క్రింద రూ?143 కోట్ల 78 లక్షల డిపాజిట్లను సేకరించడం జరిగిందని తెలిపారు,అలాగే త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్, డైరెక్ట్ ఆర్.టి.జి.ఎస్ వంటి సేవలను ప్రారంభించబోతున్నామని అన్నారు. బ్రాంచీల విస్తరణతో పాటుగా 2026 మార్చి నాటికి 10 లక్షల క్లైంటెల్ బేస్ ను సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి వనమాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్ రామ్ సత్యనారాయణ , జనరల్ మేనేజర్ శ్రీలత , డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. హెచ్. కృష్ణా రెడ్డి , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజీవ్ యువ వికాస్ సద్వినియోగం చేసుకోవాలి



పిట్లం,మార్చి29,(జనం సాక్షి) నిరుపేద ఆర్యవైశ్యుల కోసం రాజీవ్ యువ వికాస్ పథకంలో అప్లికేషన్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు గంగ ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఏప్రిల్ నెల 5వతేది వరకు అప్లికేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు.

## ఉగాది పండగ సందర్భంగా నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం

**రంగురంగులతో ముస్తాబైన నల్ల పోచమ్మ ఆలయం**



**నాగిరెడ్డి పేట్,మార్చి 29 (జనంసాక్షి)** ఉగాది పండగ సందర్భంగా మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేశారు. నల్ల పోచమ్మ ఆలయం రంగులతో అందంగా ముస్తాబ్ చేశారు. ఉగాది పండగ సందర్భంగా నల్ల పోచమ్మ ఆలయం వద్ద మూడు రోజులు జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ఎడ్ల బండి ప్రదర్శన,రెండు రోజు బోనాలు తీయడం,మూడవరోజు రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నల్ల పోచమ్మ జాతర జరుగుతుంది. మండల ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మూడు రోజులపాటు బస చేసి జాతరను తిలకిస్తారు. స్థానిక ఎస్సై మల్లారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పోలీస్ బందోబస్తు భారీగా గస్తీ కాస్తుంది. మండల కేంద్రం చుట్టుపక్కల ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లు తరలివచ్చి ఆలయం చుట్టూ తిరుగుతాయి. ఉగాది పండగ పర్వదినం పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నల్ల పోచమ్మ జాతర అంటే ఒక ఏడుపాయల జాతరగా మాదిరిగా పెద్ద పెద్ద దుకాణాలను ఏర్పాటు చేసి జాతరను జరుపుకుంటారు. నల్లపోచమ్మ జాతర అంటే ఆడపడుచులు కూడా వారి సొంత గ్రామాలకు తరలివచ్చి కుటుంబ సభ్యులతో జాతరను సంతోషంగా జరుపుకుంటారు.

## మల్లూరు లో ఇఫ్తార్ విందు



**నిజాంసాగర్ మార్చి 29 (జనంసాక్షి):** నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులకు పళ్ళు, స్వీట్స్, ఇతర అల్పాహారాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు సోదరా భావంతో కలిసిమెలిసి ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముస్లిం సోదరులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు గొల్ల హనుమాన్లు, బుడిమే శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, పెద్ది అంజయ్య, విట్టల్, మౌలానా, గౌస్, ఫయుం, షఫీ, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయింపు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిర్ణయం మేరకు మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువగా కేటాయించడం జరిగిందని, ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 2024-25 యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కోనుగోళ్ల పై గ్రామ అధ్యక్షులు, సబ్ కమిటీ, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లకు ఈ యాసంగి సీజన్ లో 183 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, గతంలో జిల్లాలో 27 కేంద్రాల్లో కొనుగోలు చేసిన మహిళా సంఘాలకు ఈ సారి మరో 156 కేంద్రాలు సంఘాలకు అదనంగా 41 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నాదని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు, ఓ.ఆర్.ఎస్. పాకెట్స్, తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సన్న బియ్యంకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రబీ సీజన్ లో వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. 17 శాతం తేమ ఉన్న వడ్లను కొనుగోలుచేసుకోవచ్చని, దొడ్డు, సన్నం వడ్లను విడివిడిగా పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యంను ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు తరలించాలని, రైతులకు రెండు రోజుల్లో చెల్లింపులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా జిల్లాలోని మహిళలకు ఎక్కువ కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని, పురుషులతో సమానంగా కొనుగోళ్లు చేయాలని తెలిపారు. అంతకుముందు వడ్లు కొనుగోళ్లు, కొలతలు వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మురళీ కృష్ణ, మహిళా సంఘాల అధ్యక్షులు, ఏపిఎం.లు, సి.సి.లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తిత్వం నైపుణ్యత సహాయ గుణం గల వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి) :** మంచి వ్యక్తిత్వం, నైపుణ్యత, సహాయ గుణం, హార్డ్ వర్క్ చేసే గుణం కలిగిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత 10 నెలలుగా పనిచేసిన ఆయన మంచి పేరు సంపాదించుకున్నారని, విధులలో నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. నాయకత్వ లక్షణాలు కలిగి, ప్రతి పనిలో తనదైన శైలిలో విధులు నిర్వరించేవారని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగ, సామాజిక సేవల్లో పాల్గొనాలని ఆకాక్షించారు. వీడ్కోలు సమావేశం పాల్గొన్న పలు జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, ఆయన బంధువులు, శ్రేయోభిలాషులు మాట్లాడుతూ, చంద్రునికైనా మచ్చ ఉంటుంది కావచ్చు గాని, మచ్చ లేకుండా నిర్భయంగా విధులు నిర్వహించేవారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ, సకాలంలో బాధ్యతతో పనులు చేసేవారని, క్రింద స్థాయి ఉద్యోగులకు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. ఎల్లప్పుడూ మందహాసంతో ఎంతటి పని అయినా అవలీలగా నిర్వర్తించేవారని అభివర్ణించారు. చివరగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తన విధినిర్వహణలో జరిగిన సంఘటనలు, ఉద్యోగ ప్రస్తానం గురించి వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందానని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో ఎన్నికల నిర్వహణ సమయంలోని వివరాలు, ఆ ప్రాంత ఉద్యోగుల పనితనం గురించి వివరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, బంధువులు ఆయనను శాలువ,మెమొంటోలు, పూల గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత శ్రీనివాస్ రెడ్డి దంపతులకు గజమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు,జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, ఎంపీడీఓల సంఘం, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, బంధువులు పాల్గొన్నారు.

# ఎండలు అధికంగా ఉన్నాయి బయటకు రావద్దు

◆ **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు శరవేగంగా పూర్తి చేయాలిలిలిలి ఎంపీడీవో ప్రభాకర్ చారిచూ**

**నాగిరెడ్డిపేట్,మార్చి29(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు మండలంలోని రామక్కపల్లి, అచ్చయపల్లి గ్రామాలలో కొనసాగుతుండడంతో అట్టి పనులను మండల ఎంపీడీవో ప్రభాకర్ చారి శనివారం పరిశీలించారు.అలాగే నర్సరీ,పల్లె ప్రకృతి వనంలను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ,పల్లె ప్రకృతి వనంలలో ఉన్న మొక్కలను ఎండిపోకుండా బాగా సంరక్షించాలని, మొక్కలకు సరిపడా నీటిని అందించాలని గ్రామ కార్యదర్శి సూచించారు.వేసవికాలం సందర్భంగా గ్రామస్తులకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఎండలు అధికంగా ఉండడం వల్ల గ్రామస్తులు బయటకు రావద్దన్నారు.అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని తెలిపారు.అనవసరంగా బయటకు వచ్చి అనారోగ్యానికి గురికావద్దన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహించినట్లయితే సమయానుసారం పాటించి పనులు చేసుకోవాలన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు శరవేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సాయిలు, గ్రామ కార్యదర్శి వెంకట్రాములు ఉన్నారు.





# ఉగాది ఉత్సవాలను జయప్రదం చేయండి

◆ **రెడ్డి సంఘం అధ్యక్షులు పిన్నింటి రాంరెడ్డి**



**యైటింక్లయిన్ కాలని, మార్చి 29 (జనంసాక్షి):** తెలుగు నూతన సంవత్సర శ్రీ విశ్వావసునామ ఉగాది ఉత్సవాలను విజయవంతం చేయాలని కాలని రెడ్డి సంఘం అధ్యక్షులు పిన్నింటి రాం రెడ్డి రెడ్డి కులబాంధవులను కోరారు. శనివారం సంఘ భవన్ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ముందుగా ఉగాది ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నేడు అల్లూరులోగల రెడ్డి సంక్షేమ సంఘం భవనం ఆవరణంలో సాయంత్రం 5 గంటలకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాగ శ్రవణంతోపాటు ఉగాది వేడుకలు జరుగునున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్‌తోపాటు పలువురు రెడ్డి సంఘం నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ఉగాది వేడుకల్లో సింగరేణి సంస్థలో పని చేసి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించడం జరుగుతుందన్నారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరంలో అత్యతంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి మోమెంటో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల ఆనంతరం రెడ్డి కులబాంధవులందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున కాలని, రెడ్డి కాలని, పోతన కాలని రెడ్డి కులబాంధవులందరు హాజరై జయపద్రం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో చల్లా అశోక్ రెడ్డి, మారెల్లి రాజిరెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, కూర నరేందర్ రెడ్డి, బండ రమేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ముద్దసాని సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

# టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి) :** పట్టణములో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం 8వ కాలనీలోని పార్టీ ఆఫీస్ దగ్గర టిడిపి. నాయకులు బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొండి శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. నందమూరి తారక రామారావు తెలంగాణ గడ్డపై స్థాపించిన తెలుగుదేశం పార్టీ అన్నారు 9నెలలనే అధికారం తీసుకోవడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలు బీసీ నాయకులను ఎంతనో తయారు చేసి, ఒక యూనివర్సిటీగా రూపొందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పూర్వ వైభోగం తెలంగాణలో వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ వాజీద్, సీహెచ్. మల్లయ్య, ఎస్. సత్యనారాయణ, నారి, మహేంద్ర చారి, శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కోసం భూమి పూజ



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి) :** రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వెంకట్రావుపల్లిలో విగ్రహాన్ని పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్, బూడిద ఓదేలు, కండే సురేష్, భాస్కర్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వరుస దొంగతనాలు



**ముస్తాబాద్ మార్చి 29 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో దేవాలయాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నట్లు ఆరోపణ దేవుని గుళ్లో గుడిగంటలు ఎత్తు కపోతున్న దొంగలు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. దేవుని గుళ్లో గంటలకు రక్షణ లేదు. మనుషులకు రక్షణ ఎవరిస్తారు. ఆలోచనలో పడ్డ గ్రామస్తులు మండల కేంద్రంలోని రామలక్షణ పల్లెలో మల్లికార్జున స్వామి దేవాలయంలో రెండు గంటలు పదివేల విలువగల గంటలు ఎత్తుకెల్లినట్టు గ్రామస్తులు తెలిపారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించిన ఎస్సై గణేష్ దొంగలను త్వరలోనే పట్టుకుంటామని అన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందిలి

◆ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కథలాపూర్, మార్చి 29, (జనంసాక్షి) :** భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం కథలపూర్ మండల కేంద్రంలో ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అమలు పై మండల స్థాయి సమావేశంలో, రాష్ట్ర సాంస్కృతికశాఖ ఛైర్మెన్, స్టేట్ కొ ఆర్డినేటర్ వెన్నల,వేములవాడ సిరిసిల్ల నియోజకవర్గ పిసిసి కొ ఆర్డినేటర్ ఏం.డి ఆవేజ్ తో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని,స్వతంత్ర స్వేచ్ఛ ఫలాలను భారత దేశంలోని అందరికీ అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. బ్రిటిష్ పాలకుల చెర నుండి స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరిగిందన్నారు. బీజేపీ దేశంలో అధికారంలోకి రాగానే ఒక నియంత్రిత పోకడతో పరిపాలన చేస్తోందన్నారు.గతంలో జరగాల్సిన జనాభా లెక్కలను కూడా చెయ్యకుండా వాయిదా వేసిన ఘనత వారికి దక్కిందన్నారు..రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టి దేశంలో ఉన్న వివక్షను రూపం పడం కోసం కృషి చేస్తున్నారని,దేశంలో పేద ప్రజలకు ఉపయోగ పడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభం చేసిందని,బీజేపీ గత 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఉపయోగ పడే ఒక్క పథకం కూడా అమలు చేయలేదన్నారు.బీజేపీ విధి విధానాలు ఎండ గడుతూ ముందుకు పోవాలన్నారు.డి లిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ స్థానాలు తగ్గించే కుట్రా చేస్తున్నదని,అవినీతి ఆరోపణలు ఉన్న వారు బీజేపీ లో చేరగానే వాషింగ్ పౌడర్ నిర్మా లాగా మారిపోతున్నారని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాణాలను ప్రజలకు చెప్పేందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఒక చక్కటి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. రైతుల మెరుకోరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే సారి రెండు లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగిందన్నారు. దేశంలో ఒకే దఫాలో 20 వేల పై చిలుకు కోట్ల రుణ మాఫీ చేయడం ఇప్పటి వరకు లేదన్నారు. ఇప్పటి వరకు 4 ఎకరాల వరకు రైతు భరోసా వెయ్యడం జరిగింది.రైతుల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు 56 వేల కోట్లు కేటాయించడం జరిగిందని..రైతులకు నాణ్యమైన విద్యుత్ అందజేయాలని అని కథలాపూర్ మండల కేంద్రంలో 220 సబ్ స్టేషన్ నిర్మాణం ఇతర గ్రామాల్లో నూతన సబ్ స్టేషన్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వం రైతులను తాలు తప్ప పేరుతో మోసం చేశారని,మన ప్రాంత ప్రజల చిరకాల కోరిక కళికోట సూరమ్మ చెరువు పనులు శం వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.ప్రజలకు మనం చేసిన పనులను చెపుతూ ముందుకు పోవాలన్నారు.



రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు పెంచడం జరుగుతుంది. మన ప్రాంతం నుండి ఎక్కువ సంఖ్యలో గల్ఫ్‌లో మరణించిన కార్మికులకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రెసియా ఇస్తున్నాం అన్నారు.గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేసిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుల గణన చేసిందని,తద్వారా విద్య వైద్యం ఉద్యోగ రాజకీయంగా ఎన్నో అవకాశాలు ఏర్పడతాయన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ఒక్క పథకానికి కూడా సరియిన పాలసి తెలేదన్నారు..30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ కూడా అసెంబ్లీలో బిల్లు ఆమోదం పరుచుకోవడం జరిగిందని,రాష్ట్రంలోని రెండు చారిత్రాత్మక బిల్లులు ఆమోదం పొందడంలో భాగస్వామ్యం కావడం సంతోషం అన్నారు.యువత కు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ప్రారంభం చేసుకోవడం జరిగిందని,నిరుద్యోగుల అభ్యున్నతి కి రాజీవ్ యువ వికాసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## ఉగాది కవి సమ్మేళనం



**సిరిసిల్ల టౌన్, మార్చి 29 (జనంసాక్షి)** :ప్రతికవి సమాజం వైపు నిలబడి కవితలు రాయాలని ప్రముఖ కవి దాశరథి అవార్డు గ్రహీత జూకంటి జగన్నాథం అన్నారు.మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో విశ్వా వసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం సినారే జిల్లా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా కందేపి రాణి ప్రసాద్ ముఖ్యఅతిథిగా నాగుల సత్యనారాయణ విశిష్ట అతిథిగా జూకంటి జగన్నాథంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదూరి అనిత రచించిన కవితా సంపుటిని జూకంటి జగన్నాథం ఆవిష్కరించారు. రచయితకు పలువురు అభినందనలు తెలిపారు. జూకంటి జగన్నాథం మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కవి ప్రతిస్పందన ఉండాలని. తద్వారా ప్రజాస్వా సమస్యల ఉనికిని చాటుతూ కవిత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ ఉండాలని అన్నారు. సభాధ్యక్షులు కందేపి రాణి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు పర్యావరణాన్ని నష్టం చేయకుండా ఉండాలని.సామాజిక స్థాయి పురోగతి, వ్యక్తిగత శాంతి సాధన కొరకు ప్రేరణ ఇవ్వాలని. సాహితీ రంగంలో మహిళలు రాణించాలని కోరారు. మారసం అధ్యక్షులు టివి నారాయణ,కార్యనిర్వాక అధ్యక్షులు యేలగొండ రవి, ప్రధాన కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్ మారసం సభ్యులు అంకారపు రవి,దూడం గణేష్, చిటికెన కిరణ్ కుమార్, మాదూరి అనిత, సభా నిర్వహణ శ్రీమతి, వందన సమర్పణ ఈడెపు సౌమ్య చేసారు. కవులు బూర దేవానందం, కామారపు శ్రీనివాస్, కరుణాకర్, పాలీ ,భాగ్యలక్ష్మి,,నరసింహులు,దేవయ్య, వెంకటరెడ్డి విద్యార్థులు లక్షణ అక్షిత, సాయి, సురేష్, సృజన్ కుమార్ అంగల శ్రీవాణి కవిత గానం చేశారు.

## పంటలను క్షేత్ర పరిశీలన విద్యార్థులు



**ముత్తారం, మార్చి 30(జనంసాక్షి) :** ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు శనివారం రోజున పంటల క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని మైదంబండ గ్రామ శివారులో విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటల నిర్వహణ గురించి పరిశీలన చేశారు.మొదట వరి పొలంలో నాట్ల తరువాత వేసే విధానం, వరిసాగులో ఉపయోగించే పద్ధతులు, ఎరువుల వినియోగం వంటి వాటి గురించి విద్యార్థులు ఆసక్తిగా రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు పండించిన పంట మిల్లింగ్ ఏవిధంగా జరుగుతుందో అవగాహన చేసుకోవడం కోసం పంట పొలాలు ఎన్ని నెలల సమయం పడుతుందని క్రాఫ్ కటింగ్ తరువాత కల్లంలో అరబెట్టాలో తెలుసుకున్నారు. అలాగే వరితో పాటు రైతులు సాగు చేసే ఇతర పంటలైన పసుపు, కూరగాయల మొదలై పంటల సాగును కూడా వీక్షించారు. ఈ సందర్భంగా ఆహార, వాణిజ్య పంటల మధ్య భేదాలను ఉపాధ్యాయులు వారికి వివరించారు. పంటల గురించి పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయికి వచ్చి తెలుసుకోవడం చాలా బాగుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలో పంటల సాగు గురించి తెలుసుకోవడం ద్వారా మంచి అవగాహన వస్తుందని, అలాగే రైతుల శ్రమ ఏమిటో అర్థం అవుతుందని వారు పేర్కొన్నారు.

## అంబీరు శ్రీనివాస్ ఇంట్లో తేనేటి విందుకు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో శనివారం పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అంబీరు శ్రీనివాస్ ఇంట్లో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబీరు శ్రీనివాస్ దంపతులు మంత్రి శ్రీధర్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఎడపల్లి,(జనంసాక్షి) :**ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ పరిగె అనితసాయిలు ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచా యతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో జిల్లా కేంద్రానికి చెందిన సన్ రైజ్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా బిపి, షుగర్ తో పాటు ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్ మాట్లాడుతూ, గ్రామంలోని పేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మాజీ ఎంపిటిసి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజల ఆరోగ్యంపై సైతం దృష్టి సారించిన మాజీ ఎంపీటీసీ పరిగె అనితసాయిలు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన సన్ రైజ్ ఆసుపత్రి యాజమాన్యానికి సిబ్బందికి ఈ సందర్భంగా సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, కొప్పుల రాంరెడ్డి, రవితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ వితరణ




**సిరిసిల్ల టౌన్ మార్చి 29 (జనంసాక్షి) :**యునిమోని ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ సిరిసిల్ల ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను యునిమోని సీఈఓ కృష్ణన్, ఏపీ టీజీ జోనల్ మేనేజర్ టి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అందించారు.విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందుబాటులో ఉంచుటకొరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా వాటర్ ఫిల్టర్‌ను అందజేయడం జరిగిందని రీజినల్ మేనేజర్ దూస రాజేంద్రప్రసాద్‌త తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని బ్రాంచ్ మేనేజర్లు బచ్చు ప్రభాకర్ ,ఇటుకల నరేందర్‌లు అన్నారు .ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎ౦. కే గణేష్ యూనిమోని సేవలను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యునిమోని స్టాఫ్ అలిశెట్టి ప్రశాంత్,భాను, పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, చందన, కరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముట్టడి



**పెద్ద కొడప్గల్ మార్చి 29 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం ఉపాధి హామీ కూలీలు ముట్టడించారు. సోమవారం నుంచి శనివారం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనికి వెళితే ఆన్ లైన్‌లో కేవలం రెండు రోజులు మాత్రమే హాజరు చూపిస్తుందని, మిగితా నాలుగు రోజుల హజరు చూపించక పోవడంతో తమకు కూలీ డబ్బులు వస్తాయో లేదో అనీ తమ ఆవేదనను కూలీలు అధికారులకు తెలిపారు. గత నాలుగు రోజుల నుంచి ఆన్ లైన్‌లో సాఫ్ట్వేర్ సమస్య వల్ల ఫిష్ ఫండ్ పనికి సంబంధించి ఆన్ లైన్ హాజరు రావడం లేదని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు ఏపీవో సుదర్శన్ తెలిపారు. ఉపాధి హామీ పనికి వెళ్ళిన కూలీలకు తప్పకుండా డబ్బులు వస్తాయని, ఆందోళన చెందవద్దని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి



**ముస్తాబాద్ మార్చి 29 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్మె రాజు మాట్లాడుతూ రజాకార్ల కాలం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కూడా ఉద్యోగులన్నీ మాలలకే దోచుపెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పదవులని కూడా మాలకే దోచి పెట్టాలని పేర్కొన్నారు. మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు తగిన ప్రాతిని ధ్యం ఇవ్వాలి. గ్రూప్ వన్ నుండి. గ్రూప్ ఫోర్ వరకు .మాలలకే ఉద్యోగాలు కావాలని ఇచ్చారు రాష్ట్రంలో 30 వేల పైన ఉన్నటువంటి మాదిగలు రాష్ట్రంలో మాదిగలు లేని ఊరు లేదు . అన్యాయం జరిగింది ఇంతవరకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి న్యాయం చేయలేకపోతున్నారు. మాదిగ సోదరులందరూ యుద్ధానికి సిద్ధం కావాలని అన్నారు

# ఆశ ఆసుపత్రిని వైద్యశాఖ అధికారులు సీజ్ చేయాలి

◆ బేషరతుగా జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలి ◆ ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి

**ఆర్మూర్, మార్చి 29 (జనంసాక్షి):** ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉండి, జర్నలిస్టు పట్ల దౌర్జన్యంగా,దుష్ప్రవర్తనగా వ్యవహరించిన ఆశ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి డిమాండ్ చేశారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో మీడియా సమావేశం శనివారం నిర్వహించారు.ఇతరులు ఆస్పత్రిలో చేరి వైద్య ఫీజు తగ్గింపు విషయం అడిగితే,గతంలో వార్త కథనాలు వ్రాసారనే నెపంతో జర్నలిస్టును దూషించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వివిధ గ్రామాల నుండి హాస్పిటల్‌లో చేరిన బాధితులకు అన్యాయం చేయడం, దాడులకు పాల్పడటం ఆశా హాస్పిటల్ కు పరిపాటిగా మారిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పనిచేసే సిబ్బందిని కేసులకు, ఫిర్యాదులకు వాడుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆశ హాస్పిటల్ ను సీజ్ చేయాలన్నారు. ఆశ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ బేషరతుగా దుర్భాషలాడిన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ




చెప్పాలన్నారు. లేనియెడల ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ తరపున హాస్పిటల్ ముందర నిరసన చేసి హాస్పిటల్ సీజ్ చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బాగాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఎండి మహబూబ్, పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ ఆసుపత్రి ఎదుట ధూంధాం నిర్వహిస్తాం

◆ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సూరిబాబు



**ఆర్మూర్, మార్చి 29 (జనంసాక్షి):** ఆశ ఆసుపత్రి వైద్యుడు చంద్రశేఖర్ రెడ్డి జర్నలిస్టుకు బెదిరించడం, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించే విధానంపై ఆసుపత్రి ఎదుట అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ధూంధాం నిర్వహిస్తామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సూరిబాబు చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రోగుల పక్షాన చికిత్స పొందిన వారికి కొంత ఫీజు తగ్గించమని కోరిన జర్నలిస్టుపై వైద్యుడు చంద్రశేఖర్ రెడ్డి అకారణంగా దూషించి, బెదిరించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇది వైద్య వృత్తికే అవమానకరమన్నారు. ఇలాంటి సంఘటనలు ఆర్మూర్ పట్టణంలో ఏనాడు జరగలేదని, ఆశ ఆసుపత్రిలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. చికిత్స కోసం పేద మధ్యతరగతి ప్రజలు ఆస్పత్రికి వస్తే ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు వేస్తూ దోపిడీ చేస్తున్నారన్నారు. బిల్లుల విషయం ప్రశ్నించిన, చికిత్స ఏవిధంగా చేశారని అడిగిన ఆశ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. కాబట్టి అరుణోదయ కళాకారుల బృందంతో ఆశ ఆసుపత్రి ఎదుట ధూంధాం నిర్వహిస్తామన్నారు. ఈ ధూంధాంలో ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే దోపిడి విధానం, ఫీజుల రూపంలో రక్తం పిలుస్తున్న విషయాలపై ఆటపాటల రూపంలో జనానికి వివరిస్తామన్నారు. అంతకుముందు జిల్లా అధ్యక్షుడు సూరిబాబు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యులు చేస్తున్న దోపిడీపై పాట పాడారు.

# ఢిల్లీలో పాపన్న మహారాజ్ నినాదం మారుమ్రోగాలి

◆ ఢిల్లీకి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలి ◆ జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా ఉన్న గౌడ్ లను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి పట్టణంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మనం నిత్యజీవితంలో ఎన్నో ఖర్చులు పెట్టి బర్త్ డేలు, మ్యారేజ్ డే లు, ఫంక్షన్లో నిర్వహించుకుంటాం. ఖర్చుకు భయపడం. అలాగే గౌడ జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన సర్దార్ పాపన్న మహారాజ్ నినాదం ఢిల్లీలో మారుమరోగించడానికి ఖర్చుకు వెనకాడకుండా దేశవ్యాప్తంగా ఉన్న గౌడ్ లంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.చాలామంది పాపన్న గురించి మనకెందుకులే అని నిర్లక్ష్యం వహించే వాళ్ళు కూడా ఉన్నారన్నారు.పాపన్న లేకుంటే గౌడ సమాజానికి గౌరవం లేదన్నారు.పాపన్న లేకుంటే భవిష్యత్తు లేదన్నారు.పాపన్న మహారాజ్ వారసులమని చెప్పేందుకు గర్వపడాలన్నారు.పాపన్న రక్తం గౌడులలో అనువణువునా ఉప్పొంగాలనీ కోరారు.దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా జై పాపన్న మహారాజు అనే నినదిస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గౌడ బిడ్డలు ఆనందంతో నృత్యం చెయ్యాలన్నరు.అటువంటి రోజు కోసం ఈరోజు నుండే మొదటి అడుగు ప్రారంభించలన్నారు.పాపన్న మహారాజ్ మరణించలేదని, దేశవ్యాప్తంగా ఉన్న గౌడుల గుండెల్లో సజీవంగా ఉండేలా చేసే ఈ ప్రయత్నానికి గౌడ బిడ్డలందరూ సహకరించి తండోపతండాలుగా కదిలి ఢిల్లీకి రావాలని జై గౌడ్ ఉద్యమం తరుపున పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి పథకం

**పిట్లం,మార్చి29,(జనంసాక్షి) :** ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి పథకం అండగా నిలుస్తుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు అన్నారు.శనివారం మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ లబ్ధిదారులకు 39.04 లక్షల విలువైన చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# దోమకొండ లెక్చరర్‌కు ఉగాది పురస్కారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి)** :కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న ఉమాశేషారావుకు శనివారం కామారెడ్డిలో వశిష్ఠ డిగ్రీ కళాశాలలో సంస్కార భారతి కామారెడ్డి జిల్లా వారు ఉగాది సందర్భంగా కుటుంబ వ్యవస్థపై నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని ఉత్తమ కవిత వినిపించినందుకు ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్.సమ్మిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు కవిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.



# హైదరాబాద్ నడిబొడ్డున పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

◆ తెలుగుదేశం పార్టీ 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**బోధన్, మార్చి 29 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోధన్, పంటాఖుర్దు, సాలూర క్యాంప్, రుద్రూర్, వర్నిలలో తెలుగుదేశం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛని ఇచ్చిన పార్టీ, పేదలకు ఆత్మ గౌరవంతో కూడిన సంక్షేమాన్ని అందించిన పార్టీ, తెలుగింటి ఆడపడుచుల కోసం మహిళ సాదికారతను ఇచ్చిన పార్టీ తెలుగు జాతి అభ్యున్నతి కోసం మహోన్నతమైన ఆశయాలతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజు అని కొనియాడారు. తెలుగు జాతి ప్రతి కష్టంలో, సంతోషంలో, అభివృద్ధిలో అండగా నిలిచిన ఏకైక జెండా తెలుగుదేశం పార్టీ జెండా అని స్పష్టం చేశారు. పార్టీని ఇంతగా ఆదరిస్తున్న ప్రజలకు, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రేణులకు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ మెంబర్స్ కోట గోపాల్ రెడ్డి, పాలూర వెంకటేశ్వరరావు, సిహెచ్ వి హనుమంతరావు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, సచిన్ పటేల్, విశ్రాంత ఎంఈఓ బాలగంగాధర్ రావు, మాజీ ఎంపీటీసీ శౌరయ్య చౌదరి, కందిమల్ల శ్రీనివాస్, వంగల్ల శ్రీను, బాబురావు, రామారావు, సుధాకర్ మేస్త్రి, ఈశ్వరరావు, ఎం రామారావు, వి వెంకటేశ్వరరావు, గోగినేని సుబ్బారావు, విఠల్, బొగుళ్ళ వినోద్, వై. సత్యనారాయణ, మార్ని రాజా, ఎం రవికుమార్, డి. కృష్ణారెడ్డి, సచిన్, వెంకటేష్,మద్దిపూడి శ్రీనివాస్, పెండెం సత్యనారాయణ,శివ, నరసింహులు,కౌశిక్, సుంకరి సాయిలు, గంగాధర్, హంగర్గ సాయిలు, తెలుగుదేశంనాయకులు,కార్యకర్తలు,అభిమానులపాల్గొన్నారు

# కమాన్ పూర్ ఆదివరాహ స్వామి దేవస్థానం చైర్మన్‌గా ముస్త్యాల దామోదర్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయం భూ క్షేత్రమైన ఆదివరాహస్వామి దేవస్థానం చైర్మన్ గా మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముస్త్యాల దామోదర్ పేరును రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ముస్త్యాల దామోదర్ తో పాటు వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి, దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావుకు, ఆయన తధనంతరం ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు కు విధేయతగా ఉంటూ వస్తోంది. అలాగే జూలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీగా ఐదు సంవత్సరాల పాటు పదవి బాధ్యతలు నిర్వహించారు. ఆదివరాహ దేవ స్థానం అభివృద్ధికి దాతగా కూడా తనవంతుగా సేవలందిస్తున్నారు. ఆదివరాహ దేవస్థానానికి జూలపల్లి గ్రామం శ్రీరామ్ నగర్ నుండి రహదారి కోసం ముస్త్యాల దామోదర్ కుటుంబం తమ భూమిని ఇచ్చారు. కమాన్ పూర్ మండల కేంద్రం నుండి ఆదివరాహ దేవస్థానం వరకు రహదారి విస్తీర్ణంలో భాగంగా ఎల్ ఆకారంలో కొన్ని గుంటల భూమిని ఇచ్చారు. ప్రతి ఏడాది ఉగాది పర్వదినం వేళ ఆదివరాహ దేవస్థానానికి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల కోసం దామోదర్ కుటుంబం తమ భూమిని భక్తుల సౌకర్యార్థం తమ భూమిని వినియోగించుకునేందుకు చదును చేయించి ఇస్తున్నారు. వీరి స్థలంలో భక్తులు వచ్చే వాహనాలు నిలుపదల చేయడంతో పాటు అదే ప్రదేశంలో వాహన పూజలు కూడా నిర్వహిస్తుంటారు. ఆదివరాహ స్వామి దేవస్థానం అభ్యున్నతికి తమ వంతుగా సేవలు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ నేపథ్యంలోనే ముస్త్యాల దామోదర్ కు రాష్ట్రఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు.. జూలపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల దామోదర్ కు ఆదివరాహ స్వామి దేవస్థానం చైర్మన్ గా పేరును ఖరారు చేసినట్లు తెలిసింది.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ మహేందర్

**పెద్ద కొడప్గల్ మార్చి 29 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేందర్ శనివారం తెలిపారు. ఈ మధ్యకాలంలో మండలంలోని పలు గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు, తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేస్తున్నట్లు తెలిపారు. వేసవికాలం దృష్ట్యా ఆరుబయట, మేడ పైన నిద్రించిన ఇంట్లో ఉన్న వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. తాళం వేసి ఊరికి వెళితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# మెట్ పల్లిలో పౌర హక్కుల దినోత్సవం

- పౌర హక్కుల దినోత్సవం అంటే అదికారులకు చిన్నచూపు
- టీఈవైఎస్ మండల అధ్యక్షుడు సతీష్



**శంకరపట్నం మార్చి29 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మెట్పల్లిలో తహశీల్దార్ బత్తుల భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరు కావలసిన వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం అంటేనే దళితులకు సంబంధించిందని, దీనికీ పూర్తిస్థాయిలో అధికారులు హాజరు కావడం లేదని, ఈ సమావేశం జరిగిన ఏ ఒక్క మీటింగ్ కు పూర్తిస్థాయి అధికారులు హాజరు కావడం లేదని, సమావేశంలో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదన్నారు. ఎన్ని సమావేశాల్లో అధికారులు హాజరు కావాలని కోరినప్పటికి పెడచెవిన పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై పోరహక్కుల సమావేశానికి ఏ రోజు కూడా హాజరు కాలేదని దళితుల సమస్యలు అంటేనే ఎస్ఐ పట్టించుకోవడంలేదని మండలంలోని అన్ని గ్రామాలలో యువత అర్ధరాత్రి వరకు మద్యం గంజాయి సేవిస్తూ గ్రామస్తులను భయభ్రాంతుల గురి చేస్తున్నారని రాత్రి వేళల్లో గస్తి నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేది దళితుల పిల్లలేనని ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలకు సరైన సమయానికి రాకపోవడం కాకుండా ఇష్టం వచ్చిన సమయానికి పాఠశాల నుండి వెళ్ళిపోతున్నారని దీనిపై ఎంఈఓకి చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు పౌర హక్కుల దినోత్సవానికి హాజరయ్యే విధంగా స్థానిక ఎమ్మార్వో చోరవ చుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీఓ ప్రభాకర్, ఏఎస్ఐ సుధాకర్, గ్రామపతేకధికారి గంగాధర్, వైద్యాధికారి మనోచిత్ర, పంచాయతీ కార్యదర్శి సరిత, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ విలాస్, దళిత సంఘ నాయకులు బొజ్జ రవి, కనకం శంకర్, దాసరపు భద్రయ్య, టీఎవైఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి ఓదెలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ సహకార సంఘం ఉమ్మడి జిల్లా కె ఆదర్శం



**ముస్తాబాద్, మార్చి 29 (జనంసాక్షి):** పోతుగల్ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ తన్నీరు బాపూరావు పాలకవర్గ సభ్యుల సహకారంతో అభివృద్ధి సంఘ సభ్యుల సహకారంతో ఏ గ్రేడ్‌కు సంఘం నిలిచింది.సంఘ సభ్యుల సహకారం పాలక వర్గం సిబ్బంది సహకారంతో సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిచి ఏ గ్రేడ్‌కు చేరిందని పోతుగల్ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపూరావు పేర్కొన్నారు .మండలంలోని పోతుగల్ సహకార సంఘం సర్వసభ్య సమావేశం శనివారము అధ్యక్షులు తన్నీరు బాపూరావు అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు నష్టాల్లో ఉన్న సహకార సంఘాన్ని అందరి సహకారంతో జిల్లాలోనే ముందు వరుసలో నిలిపామని చెప్పడానికి సంతోషిస్తున్నాం సంఘం అంచలంచలుగా అభివృద్ధిలో పయనిస్తూ సొంత భవనంతో పాటు ఆవునూరు గూడెం .బంధనకల్ పోతుగల్లో ఎరువుల గోదాములు నిర్వహించడం జరిగిందని గూడెంలో కమర్షియల్ కాంప్లెక్స్ గూడెం ఆవునూరు మధ్యన పెట్రోల్ పంపు సిద్దిపేట్. ముస్తాబాద్. బంధనకల్. సమీపంలో మరో పెట్రోల్ పంపు పోతుగల్లో ఎకరం స్థలం కొనుగోలు చేసి అందులో మినీ పరిశ్రమను ఏర్పాటు చేయుటకు శ్రమిస్తున్నామన్నారు సహకార సంఘం ద్వారా త్వరలోనే భారత్ గ్యాస్ ఏజెన్సీ తీసుకోవడం కూడా జరుగుతుంది.రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని యాసంగి సీజన్లో కొనుగోలు చేయుటకు అవకాశాలు ఇవ్వడం లేదని దీనితో సంఘాలకు కొంత ఆర్థికపరమైన సమస్యలు వస్తాయన్నారు సభ్యులందరి నిర్ణయం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాలకు ఇవ్వాలని పోతుగల్ గ్రామంలో స్వగృహ ఫుడ్ పరిశ్రమను ఏర్పాటు చేసి పలు ప్రాంతాల్లో విక్రయాల కోసం దుకాణాలు ఏర్పాటు చేయుటకు తీర్మానం చేశామన్నారు అలాగే సంఘముకు వినియోగదారులకు వంటగ్యాస్ అందించుటకు ప్రయత్నాలు చేస్తున్నామని వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు పాలకవర్గం సహకారంతో కృషి చేస్తున్నామని అందరి ఆశీర్వాదం ఉంటే మరింత సంఘాన్ని అభివృద్ధి పథంలో నిలుపుటకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ,వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ డైరెక్టర్లు గన్నె నరసింహులు, పిన్నమనేని లక్ష్మణరావు కట్టా బాబురావు ,కుర్ర కీర్తన్, సురభి మాధవరావు గంబీరావుపేట బాల మల్లయ్య, ఐనేని వెంకట్ రెడ్డి ఆవునూరు సతీష్ చందర్రావు, బైరి శ్రీనివాస్, సహకార సంఘ మానిటరింగ్ అధికారి రామచంద్ర ,సీఈవో కృష్ణ సిబ్బంది రైతులు ఖాతాదారులు స్థానికులు పాల్గొన్నారు

# మందర్న ఇసుక క్వారీపై తప్పుడు ప్రచారాలు

- క్వారీని కొనసాగించాలని కలెక్టర్, సబ్ కలెక్టర్‌కు వినతి



**బోధన్, మార్చి 29 (జనంసాక్షి) :** మందర్న ఇసుక క్వారీపై కొంతమంది సంబంధంలేని వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ క్వారీనీ మూసి వేస్తామంటూ బెదిరిస్తున్నారని అయితే ఇసుక క్వారీ ద్వారా మందర్న గ్రామస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లడం లేదని క్వారీనీ కొనసాగించాలని కోరుతూ శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామం వెంబడి మంజీర నదిలో ఉన్న ఇసుకను గతంలో నదికి అవతల వైపు ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికపుడు ఇసుక టెండర్లు వేస్తు వారి ప్రాంతంలో ఇసుక లేనప్పటికీ మన ప్రాంతం వైపు చొచ్చుకొని వచ్చి మన ప్రాంత ఇసుకను దోచుకొని వెళ్లి మన రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాని గండి కొట్టారన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళగా ఈ సంవత్సరం మా గ్రామాశివారులో ప్రభుత్వం ఇసుక క్వారిని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇట్టి క్వారీ మా గ్రామ శివారులో నడపడం మూలంగా మా గ్రామా రైతు సోదరులకు పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యాలు, గ్రామంలోని నిరుపేద కూలీలకు అందరికి ఇసుక నింపడం వాళ్ళ ఆదాయం వచ్చి చేతి నిండా పని దొరుకుతుందన్నారు. అలాగే మా గ్రామా అభివృదికి మా గ్రామా పంచాయాతికి ఇసుకపై వచ్చే సీనరేజ్ చార్జ్ ఆదాయం వల్ల మా గ్రామం అభివృధి చెంది అవకాశం వుందన్నారు. కానీ గత కొన్ని రోజులుగా మా గ్రామంతో సంబందం లేని కొందరు వ్యక్తులు వారి వ్యక్తిగత అవసరాల కోసం ఇసుక క్వారీలపై పూర్తిగా అవగాహనా లేకుండా దుష్ప్రచారంతో ఇసుక క్వారీలు భందీ చేసేందుకు ప్రయత్నం చేస్తునారని మా దృష్టికి రావడం జరిగిందన్నారు. కావున తమరు ఇట్టి క్వారీలపై జరిగే దుష్పదారన్ని నమ్మకుండా మా గ్రామా రైతుల మరియు రైతు కులీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మా మందర్న గ్రామానికి వచ్చే ఇసుక ఆదాయం(సీనరేజ్ చార్ట్)తో మా గ్రామా అభివృద్ధి ముడిపడి ఉన్నదీ కావున. మంధర్న క్వారీల పట్ల సానుకూలంగా స్పందించి క్వారీలు సజావుగా నడిచేందుకు సహకరించాలని గ్రామస్తులు కోరారు.

# డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న కల్వర్టు



**ముత్తారం, మార్చి 29(జనంసాక్షి) :** ఫోటోలో కనిపిస్తున్నది డంపింగ్ యార్డ్ అనుకుంటే పొరపాటే. గ్రామంలో నిత్యం రాకపోకలు సాగించేందుకు ఉపయోగించే రోడ్డులకు ఇరువైపులా తోపాటు శుభ్రపరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే వాటిని పాటించవలసిన ప్రజలు మాత్రం నిబంధనలను పాటించండం లేదనే తెలుస్తుంది. గ్రామంలో తడి పొడి చెత్త వేరు వేరుగా చేసి గ్రామంలో చెత్త సేకరించే సిబ్బందికి ఇస్తే నేరుగా వారు డంపింగ్ యార్డ్‌కు తరలిస్తారు కాని ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో కొంతమంది ప్రజలు మాత్రం గ్రామశివారులోని రోడ్డులోని కల్వర్టు సమీపంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలియకుండా గ్రామస్తులు చెత్తను వేస్తున్నారు. దీంతో అంటు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రయాణికులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని వ్యర్థాల దుర్గంధం,అక్కడికి చేరిన కుక్కలతో పలు గ్రామాలకు వెళ్ళే వాహన చోదకులు,ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.ఇప్పటికైనా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గాని, పంచాయితీ కార్యదర్శి గాని చెత్తను డంపింగ్ వేసే విధానం పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అభిమాని అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మంథని, (జనంసాక్షి) :** ఓ వృద్ధురాలు తన అభిమానాన్ని చాటుకుంది. తుది శ్వాస విడిచే సమయంలోనూ తన అభిమాన నాయకుని గురించే మాట్లాడుతూ కన్నుమూసిన సంఘటన కమాన్‌పూర్ మండలంలో చోటు చేసుకుంది. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభిమాని పెద్దవ్వ కుంభం లచ్చుమ్మ అనే వృధ్ధురాలు మృతి చెందగా ఆమె అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. లచ్చుమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్ట మధూకర్ ఆమె అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. అయితే లచ్చుమ్మ పుట్ట మధూకర్‌కు పెద్ద అభిమాని. కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు ఎప్పుడు వెళ్లినా లచ్చుమ్మను కలిసి ఆమె యోగక్షేమాలు తెలుసుకునే వారు. అయితే అనారోగ్యంతో మంచంపట్టిన లచ్చుమ్మ తుదిశ్వాస విడిచే సమయంలోనే మధన్నబిడ్డా అంటూ కలవరిస్తూ కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇంత పెద్ద అభిమాని మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భావోద్వానికి గురయ్యారు.

# ప్రశాంతంగా ముగిసిన జీవశాస్త్రం పరీక్ష

పెద్ద కొడప్గల్ మార్చి 29 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జీవశాస్త్రం పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం నిర్వహణ ముఖ్య అధికారి రమణారావు తెలిపారు. 254 విద్యార్థులకు 251 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బయటి వ్యక్తులు పరీక్ష కేంద్రానికి రాకుండా ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

# భూమి కబ్జా చేశారని అధికారుల దృష్టికి తీసుక వెళ్లినా ఫలితం లేదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి) :**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర పల్లి గ్రామ శివారులో చిదుగు హేమలతకు సర్వే నంబర్ 85/బి/2 రెండు ఎకరాలు, 85/బి1/2 లో 28 గుంటల భూమి, బుర్ర జ్యోతికి సర్వే నంబర్ 85/బి1/1 ఎకరం భూమి ఉందని, మా ఫ్యామిలీ మెంబర్ కు మొత్తం కలిపి మూడు ఎకరాల 28 గుంటల భూమి ఉందని చిదుగు రమేష్ గౌడ్ తెలిపారు. మా భూమి పక్కన ఉన్న సర్వేనెంబర్ 85 లో నిర్మల సొసైటీ ఆఫ్ ది ఫ్రాన్స్ సిస్టర్ జీవదాన్ కాన్వెంట్ వారు మా భూమిలో 1ఎకరం 28 గుంటల భూమినీ కబ్జా చేసుకోని ప్రహరి గోడ నిర్మిస్తున్నారని, అట్టి విషయం పైన ఆర్డీవో , ఎమ్మార్వో ,మున్సిపల్ కార్యాలయంలో టిపిఓకు ఫిర్యాదు చేయడం జరిగిందని టిపిఓ పట్టించుకోవడంలేదని సర్వేర్‌కు చలానా కట్టి సర్వే చేయించుకోవడం జరిగిందని , ఇంతవరకు సర్వే రిపోర్ట్ కూడా ఇవ్వడం లేదని, తెలిపారు. అధికారులు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్‌కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అయినా కూడా మా భూమిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని పనులు నిలిపివేయాలని కోర్టు నుండి స్టే ఆర్డర్ కాఫీ తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మాకు, మా కుటుంబానికి న్యాయం చేయగలరని వేడుకుంటున్నాను అని తెలిపారు.

# ఉగాది పండుగకు సిద్ధమైన శ్రీ మహాశక్తి దేవాలయం

◆ ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు పూర్తి ◆ పంచాంగ శ్రవణానికి హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 29 (జనంసాక్షి) :**కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలకు సిద్ధమైంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను పురస్కరించుకొని శ్రీ మహాశక్తి దేవాలయానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు కనువిందు చేసేలా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో పాటు దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీవిద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఆదివారం రోజున ఉగాది పండుగను పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 4:30 గం.లకు శ్రీమహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేపట్టనున్నారు. ఉదయం 7 గంటలకు ఉగాది పచ్చడి వితరణ, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవాలయంలో జరుగునున్న పంచాంగ శ్రవణ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా విచ్చేస్తున్న ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) విశ్వావసు నామ సంవత్సరంలో దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులంతా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఘనంగా ఉగాది సంబరాలు



**చిగురుమామిడి, మార్చి 29(జనంసాక్షి) :** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల చేత పచ్చడి మరియు పిండి వంటలు చేయించి పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ ఉగాది అనేది ముఖ్యంగా తెలుగువారి పండుగ అని ఇంగ్లీషు క్యాలెండర్ జనవరితో ప్రారంభం అవుతుందిని తెలుగు క్యాలెండర్ ఉగాదితో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ పండుగను తెలుగువారే కాకుండా మరాఠీలు 'గుడిపడవా' అనే పేరుతో, తమిలులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతో, సిక్కులు 'వైశాకి' అనే పేరుతో జరుపుకుంటారని, ఉగాది రోజున రైతులు తమ వ్యవసాయ పనులను ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. మోదుగ ఆకులతో దొప్పలు చేసుకుని వాటిలో పచ్చడి సేవించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ గ్లాసులు వాడడం వల్ల క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రకృతిలో లభించే ఆకులతో తయారు చేసిన ప్లేట్లు గ్లాసులు వాడాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంజుల, శైలజ,రమ్య, సంధ్య, సమత, సుస్మిత, రాధిక, సనా అఫ్రీన్, సావిత్రి మాలిక్, చాందిని నాయక్, జ్యోతి, సంగీత కుజూర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశం



**రామడుగు, (జనంసాక్షి):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఈ విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలనే బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సెల్అధ్యక్షుడు పులి ఆంజనేయులు జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ సర్పంచ్ కోల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎలుకపల్లి లచయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట రవి, కర్ణ శీను, లచ్చయ్య, కనకయ్య, కోరే గట్టయ్య, స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోరుబోలి (లంబాడా) భాషకు గౌరవం

◆ తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం ◆ మెగావత్ సరిదాస్ నాయక్



**ఎడపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం గోరుబోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా శనివారం ఎడపల్లి మండలం వడ్డాపల్లి గ్రామంలో నిజామాబాద్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ప్రచార కమిటీ అధ్యక్షులు మెగావత్ సరిదాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే కాబోయే మంత్రివర్యులు పి సుదర్శన్ రెడ్డి, లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర లంబాడి కార్పొరేషన్ చైర్మన్ బెల్లియ్య నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ప్రచార కమిటీ అధ్యక్షులు మెగావత్ సరిదాస్ మాటాడుతూ, భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యం అయిందన్నారు. ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణమని, ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి దేశంలో 15 కోట్ల మంది బంజారా నాయకుల కల సాకారం అయ్యేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ లకు ఈ సందర్భంగా మెగావత్ సరిదాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలు సంఘం పరిధిలో ఉంచాలి



**నిజంసాగర్, మార్చి 29 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ కేంద్రాలకు కాకుండా సహకార సంఘం పరిధిలోని కొనసాగించాలని మల్లూరు సహకార సంఘం సభ్యులు మహా జన సభలో తీర్మానం చేశారు. శనివారం నాడు మల్లూరు సహకార సంఘం చైర్పర్సన్ ఒంటరి కళ్యాణి విఠల్ రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు.సంఘం వార్షిక జమ ఖర్చులను సొసైటి కార్యదర్శి సాయిలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ సంఘం సభ్యులు పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వరి జొన్న పంటలను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జొన్న పంటలను ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున రైతుల నుండి కొనుగోలు చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. అలాగే రుణమాఫీ కానీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ రామ్ సింగ్, సంఘం డైరెక్టర్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ కిష్టారెడ్డి, ఖుడిమే శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది సత్యనారాయణ, విటల్, రాజు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన సింగిల్ విండో చైర్మన్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబును కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. కమాన్ పూర్ ప్రభుత్వ వైద్యశాల ప్రహరి గోడ తొలగించి మెయిన్ రోడ్డుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని, హనుమాన్ గుడి నుండి కమాన్ పూర్ పెద్ద చెరువు వరకు రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే సహకార సంఘం ఆధ్వర్యంలో గిడ్డంగి నిర్మాణం కొరకు నిధులు, కమాన్ పూర్ మండల కేంద్రం నుంచి ఎఫ్సీఐ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబును త్వరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

# ఉగాది ఏర్పాట్లను పరిశీలించిన అధికార పార్టీ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి దేవాలయంలో ఉగాది పండుగ సందర్భంగా వచ్చే అశేష భక్త జనానికి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికార పార్టీ నాయకులు శనివారం ఏర్పాట్లను పరిశీలించి ఆలయ ఈవో, సిబ్బందికి సూచించారు. అంతకన్నా ముందు వారు ఆది వరాహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల దామోదర్, మల్యాల తిరుపతి, ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్, కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, ఆడపు రమేష్, శవ శంకర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, ముత్యం తిరుపతి, బొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, గడ్డం బాపు, గడ్డం మధునయ్య, ఇనగంటి శ్రావణ్, జంగిలి కుమార్, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, మల్యాల విజయ్ ,నల్లెల్లి శంకర్, పిట్టల తిరుపతి, మెరుగు కుమార్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సూర సమ్మయ్య



**మంథని, (జనంసాక్షి) :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని బసంత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో జమ మసీదులో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం శాసన సభ్యులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ.. హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి ఉండాలని, కుల, మత బేధాలు లేకుండా ఉండాలని, అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జమ మసీద్ కమిటీ ఆధ్వర్యంలో సూర సమ్మయ్య గారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తలారి శంకర్, చిలగాని రాజేశం,ముస్త్యాల రత్నాకర్,గద్దల మహేందర్, మొహమ్మద్ షబీర్, మొహమ్మద్ గౌస్, తౌఫిక్, జమ మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వర్ధినేని రవీందర్రావు సామాజిక సేవలు అభినందనీయం

**హుజూరాబాద్, మార్చి 29 ( జనం సాక్షి) :**
హుజూరాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ సామాజిక సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. శనివారం వర్ధినేని రవీందర్-లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలువురు హుజూరాబాద్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి రవీందర్రావును శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు, విద్యార్థుల ఉన్నత చదువులకు ఆపద ఉందని తెలిస్తే తన వంతు ఆర్థిక సాయం అందించే సేవాగుణం కలిగిన గొప్ప వ్యక్తి రవీందర్రావు అని, ఆయన ఆయురారోగ్యాలతో ఇలాంటి పెళ్లి రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, తన సామాజిక సేవలను నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు చింత శ్రీనివాస్, ధనవర్ష రాజు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, వాకర్స్ నాయకులు, వ్యాపారస్తులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి) :**
సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 ఏరియా జీఎం బి.వెంకటయ్య ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) కరస్పాండెంటు ఎస్.అనిల్ కుమార్‌లు విద్యార్థులకు సూచించారు. సింగరేణి సీఅండ్ఎండీ ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా కళాశాలలో సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్‌లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్‌లలో ప్రవేశాల కొరకు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆద్వర్యంలో 10వ విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొరకు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ పాలిటెక్నిక్ నోటిఫికేషన్-2025 జారీ చేయడం జరిగింది. ఇంజనీరింగ్, ఇతర విభాగాల్లో పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో విద్యనభ్యసించాలంటే బీటెక్ తర్వాత విద్యార్థులు పాలిసెట్ రాయవలసి ఉంటుందని, నోటిఫికేషన్ ప్రకారం పాలిసెట్ దరఖాస్తు 19 మార్చి 2025 నుండి 19 ఏప్రిల్ 2025 వరకు చేసుకోవచ్చునని తెలిపారు. రాత పరీక్షల మే 13న నిర్వహించనున్నట్లు తెలిపారు. 50శాతం సీట్లు ఓపెన్‌గా ఎవరైనా ప్రవేశం పొందవచ్చు, 50శాతం సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం కేటాయించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

## బచ్‌పన్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు




**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి) :**
పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాలలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సుధారాణి ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలే జీవితంలో కూడా ఎదురయ్యే వివిధ సంఘటనలను ధైర్యంగా ఎదుర్కోని ముందుకు సాగాలని చక్కగా వివరించారు. విద్యార్థులు షడ్రుచుల సమ్మేలనమైన ఉగాది పచ్చడిని తయారు చేశారు. చేదు, పులుపు, తీపి, ఓగరు తదితర రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యారులందరికి పంపిణీ చేశారు. ఆనంతరం విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో అలరించారు. ఆనంతరం ఉగాది పచ్చడిని విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్ ఉగాధి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ సిబ్బంది నసీమా బేగం, సంది స్రవంతి, కావ్య, మమత, శ్వేత, వాసీమా, శృతి, హరిక, సుప్రజ, అనుషా, శ్రావణీ, మాధవీ, రజిత, పీఈటీ అశోక్, పోషకులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు విశ్వావసునామ ఉగాది వేడుకలు



**పెద్దపల్లి,మార్చి 29(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు లక్ష్మీ గణపతి సరస్వతి కి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి నూతన సంవత్సరానికి మొదటి రోజు, చైత్ర శుక్ల పక్ష పాడ్యమి నాడు జరుపుకుంటారు. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ అన్నారు.ఉగాది పండుగ యొక్క పౌరాణిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరిస్తూ, నూతన సంవత్సర ఆరంభంలో ఆచరించాల్సిన ఆచారవ్యవహారాలు, పంచాంగ శ్రవణం యొక్క ప్రాముఖ్యత, పంచాంగంలోని గ్రహ గమనాలు మన జీవితంపై చూపే ప్రభావం వంటి అంశాల గూర్చి చక్కగా వివరించారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, అందరూ ఈ నూతన సంవత్సరంలో తమ తమ లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ వేడుకల్లో ప్రముఖ వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి ముఖ్య అతిథిగా పాల్గొని, ఉగాది పండుగ విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేద పండితుల ప్రసంగం ద్వారా సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని పొందారు.



# నూతన సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**◆ఏరియా జీఎం బండి వెంకటయ్య ◆జిఎం కార్యాలయంనందు ఘనంగా ఉగాది పండగ వేడుకలు**

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 29 (జనంసాక్షి) :**
ఉగాది నూతన సంవత్సరంలో డివిజన్ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య కోరారు. శనివారం సాయంత్రం ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయం నందు ఘనంగా ముందస్తు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పండగ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఉత్సవ వేడుకలను ప్రారంభించి ఉగాధి పచ్చడి, బక్షాలను ఉద్యోగులకు అందజేసి మాట్లాడారు. శేడ్రుషల సంఘమమైన తెలుగు వారి మొదటి పండుగ, ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సదా సంతోషాన్ని, అభివృద్ధినీ ప్రసాదించాలని, ఈ సంవత్సరంలో ఆర్జీ-2 ఏరియా ఇప్పటివరకు 98శాతంతో ఉత్పత్తి సాధించిందని, రాబోయే రోజుల్లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు, యునియాన్ ప్రతినిధులకు అధికారులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం పంపించిన ఉగాది, రంజన్ పండుగల సందేశాన్ని ఉద్యోగులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, వీకేపీ గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఐఇడి డిజిఎం మురలీకృష్ణ, పర్సనల్ డిజిఎం ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర, బేస్ వర్క్‌షాప్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ అధికారి పండరీనాథ్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, నాయకులు బీ. అన్నారావు, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# శ్రీవాణి కళాశాల లో ముందస్తు ఉగాది సంబరాలు

**విద్యార్థులు విద్యార్థి దశలో ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి : ఎంపీడీవో దివ్య దర్శన్ రావు**



సుల్తానాబాద్,మార్చి 29(జనంసాక్షి) :
విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంపీడీవో దివ్యదర్శనరావు అన్నారు.శనివారం శ్రీవాణి డిగ్రీ ,పీజీ కళాశాల లో ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో దివ్యదర్శనరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, భక్షాలు తయారు చేయడం వంటివి అతిథులను ఆకర్షించడం జరిగింది. ఎంపీడీవో,దివ్యదర్శన రావు మాట్లాడుతూ ఉగాది పండుగ విశిష్టతను తెలియజేస్తూ ఉగాది పచ్చడిలోని అన్ని రుచులు వలె జీవితంలో కూడా సుఖదుఃఖాలు ఉంటాయని విద్యార్థులు విద్యార్థి దశలో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సమగ్ర అభివృద్ధికి తోడ్పడేటట్లు కళాశాలలో అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోవు తెలుగు కొత్త సంవత్సరంలో విద్యార్థులకు మంచి జరగాలని కోరారు. ఎంపీడీవోఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సాధిక్ పాషా, అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాయ మాటలు చెప్పి మోసం చేసే ప్రభుత్వం మాది కాదు

- విజ్జన్న చెప్పిందే చేస్తాడు చేసేదే చెప్తాడు
- రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి
- సహకార సంఘాలతో రైతులకు అన్ని సౌకర్యాలు
- రెండు లక్షల పైన రుణమాఫీ పై నమ్మకం పెట్టుకోవద్దు
- సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్,మార్చి 29(జనంసాక్షి) :**
బిఆర్ఎస్ ప్రభుత్వము లాగా మాయ మాటలు చెప్పి మోసం చేసే ప్రభుత్వం మాది కాదని, విజ్జన్న చెప్పిందే చేస్తాడు చేసేదే చెప్తాడని, రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో అమలు చేసి తీరుతున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. శనివారం సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘం 13వ సర్వసభ్య సమావేశం స్థానిక ఎస్వీఆర్ గార్డెన్లో సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలుసు కాబట్టి రైతుల కళ్ళలో ఆనందం సంతోషం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. 1951 లో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సహకార సంఘాలకు ప్రాణం పోశారని, అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సహకార సంఘాలు ఏర్పాటు చేయుటలో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ పై బి ఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, నియోజకవర్గంలో ఎక్కడైనా చర్చా వేదికకు సిద్ధమేనని దమ్ముంటే రావాలని డిమాండ్ చేశారు. సుల్తానాబాద్ మండలంలో దాదాపు 742 మంది రైతులకు దాదాపు రెండు కోట్ల 14 లక్షల 53 వేల 400 రూపాయల రుణమాఫీ దాదాపు 89% జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ఇష్టారాజ్యంగా కటింగ్ పెట్టి మోసం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం తాను పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో రైతు కన్నీళ్లు తుడవాలని ఉద్దేశంతో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. రైతు ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజులలోనే రైతు ఖాతాల్లో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సుల్తానాబాద్ సహకార సంఘం గడచిన ఖరీఫ్ సీజన్లో 21 లక్షల 96, పద్నాలుగు వందల ఆరువందల నలభై క్వింటాళ్ల వ్యాపారం చేయడం జరిగిందని సంఘ పరిధిలో దాదాపు పది కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న వడ్లు 42 లక్షల 90 వేల 680 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని సన్నబడ్లకు 500 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్న వడ్లు పండిస్తే దండ గాని రైతులను ఎగతాళి చేశారని గుర్తు చేశారు. అదే సన్న వడ్లు పండిస్తే బోనస్ చెల్లించి తీరుతామన్నారు. రైతులు కాలువ నీటి విషయంలో తూములు కాలువలు ధ్వంసం చేయడం సె టర్లు ఇష్టారాజ్యంగా ఓపెన్ చేయడం జరిగితే ఖచ్చితంగా ఎంతటి వారనైనా ఉపేక్షించేది లేదని కేసు నమోదు చేయిస్తానని హెచ్చరించారు. చివరి కాల్వ భూములకు నీరు అందించడమే తన లక్ష్యమని పంటలు పండిన తర్వాత కాలువ మరమ్మత్తులు చేయించి తీరుతాను అన్నారు. కొన్ని లక్షలాది రూపాయలు వెచ్చించి నూతన రోడ్డు నిర్మాణాలు చేస్తే కేజీ వీల్స్ తో రోడ్లన్నీ ధ్వంసం చేస్తున్నారని అలా చేస్తే మొదటగా 2000 రూపాయల జరిమానా విధిస్తామని, రెండవసారి అదే పొరపాటు జరుగుతే కేసు నమోదు చేయిస్తామన్నారు. సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ చొరవ తీసుకొని సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని సూపర్ మార్కెట్ తో పాటు వాటర్ సప్లై, పెస్టిసైడ్స్, నూతన పెట్రోల్ బంక్ నిర్మాణం, కామన్ సర్వీస్ సెంటర్ వంటి సౌకర్యాలతో సహకార సంఘం లాభాల బాటలో ఉందని, సహకార సంఘ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం సహకార సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటి స్థానాన్ని పొందినందున అవార్డు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సంఘ పరిధిలోని రైతులందరూ తీసుకున్న రుణాలను 31 లోపు చెల్లించాలని, తిరిగి రైతులందరికీ అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. రానున్న రోజులలో సుల్తానాబాద్ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కృషి చేస్తానని విజయ రమణారావు హామీ ఇచ్చారు. సహకార సంఘ జిల్లా అధికారి శ్రీ మాల, మాట్లాడుతూ సుల్తానాబాద్ సహకార సంఘ సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతి రైతుకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ సహకార సంఘంలో పాలసీతల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సుల్తానాబాద్ సహకార సంఘం దినదిన అభివృద్ధి చెంది నేడు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించిందని చైర్మన్ శ్రీగిరి శ్రీనివాసును ఈ సందర్భంగా అభినందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ్డ తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చేస్తానన్నారు. సింగిల్ విండో చైర్మన్ కే డి సి సి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో సంఘం ఎంతో అభివృద్ధి చెందిందని నూతన పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం 15 లక్షలతో ట్యాంకులు కొనుగోలు చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, సహకార సంఘ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీగిరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.సుల్తానాబాద్ సహకార సంఘ సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘ అధికారి శ్రీ మాల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ గణేష్, కాంగ్రెస్ పార్టీ రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులుచిలుక సతీష్, సహకార సంఘ అధికారి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన నాయక్ శ్రీనివాసరావు,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు తొర్రికొండ ప్రభాకర్, తోపాటు సింగల్ విండో డైరెక్టర్లు కూకట్ల ఓదెలు పోతర్ల కమలమ్మ బండ గోపాల్ లచ్చయ్య తో పాటు మార్కెట్ డైరెక్టర్ కందునూరి పోచన్న, తో పాటు సంఘ పరిధిలోని రైతులు సంఘ సీఈవో బూర్గు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## లక్ష్మి నరసింహా స్వామి అవతారాన్ని ప్రజలకు చూపిస్తా

### బలగం డైరెక్టర్ వేణు. సుల్తానాబాద్ వేణుగోపాలస్వామి దేవాలయంలో సన్నివేశం చిత్రీకరణ

సుల్తానాబాద్,మార్చి 29(జనంసాక్షి) :
లక్ష్మి నరసింహా స్వామి అవతారాన్ని ప్రజలకు సినిమా ద్వారా చూపించేందుకు ఆడిషన్ నిర్వహిస్తున్నామని బలగం ఫెమ్ డైరెక్టర్ వేణు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వేణు త్వరలో చిత్రీకరించబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సినిమాలో లక్ష్మి నరసింహా స్వామి ప్రహ్లాదుని భక్తి పై ప్రహ్లాదుని తండ్రిని చంపే సన్నివేశాన్ని చిత్రీకరించారు. సుల్తానాబాద్ వేణుగోపాలస్వామి దేవాలయంలోదేవాలయంలో కళాకారులు ప్రదర్శించగా వీక్షించారు. త్వరలో తాను తీయబోయే సినిమాలో వారికి అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వేణును కలిసేందుకు వచ్చిన అభిమానులతో పలకరిస్తూ సరదాగా ఫోటోలకు సహకరించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల తోపాటు సినిమా సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ తై బజార్ వేలం పాట వాయిదా

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

**సుల్తానాబాద్,మార్చి 29(జనంసాక్షి) :**
మున్సిపల్ తై బజార్ వేలం పాట వాయిదా పడినట్లు కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. 2025-26 సంవత్సరమునకు గాను నిర్వహించిన వేలం పాట వాయిదా వేసామని శనివారం మున్సిపల్ కార్యాలయం లో తైబజార్ కు గవర్నమెంట్ ధర 10 లక్షల రూపాయలు నిర్ణయించగా 27వ తేదిన నిర్వహించిన వే లములో పాల్గొన్న డిపాజిట్ దారులు 03 లక్షల 25000 రూపాయల వరకు వేలం పాట పాడగా, ,మరల తేది.29 న నిర్వహించిన వే లములో డిపాజిట్ దారులు 04 లక్షలు పాట పాడగా తైబజార్ వేలం పాటను వాయిదా వేసినట్లు కమీషనర్ తెలిపారు. తిరిగి గవర్నమెంట్ నిర్వహించిన రేటు వచ్చినప్పుడే వేలంపాట నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గలవారు 01 లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి మరల నిర్వహించే వేలం పాటలో పాల్గొనుటకు అవకాశం ఉందని కమిషనర్ మహమ్మద్ నియాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దిన్, మున్సిపల్ సిబ్బంది, డిపాజిట్ దారులు పాల్గొన్నారు.



## ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్యం

**- కాల్వ నీటితో కొట్టుకుపోయిన మొక్కజొన్న**

**- రైతుకు నష్టపరిహారం చెల్లించాలి. మల్యాల సంజీవ్**

**సుల్తానాబాద్,మార్చి 29 (జనంసాక్షి) :**



మండలంలోని రేగడి మద్దికుంట దుబ్బ పల్లిగ్రామానికి చెందిన రైతు మల్యాల శ్రీనివాస్ కు చెందిన మొక్కజొన్న ఎస్సారెస్పీ కాలువ నీరు పైకి ఎక్కి పొలంలోకి వరద ప్రవాహం లాగా రావడంతో మొక్కజొన్న పంటవరద దాటికి కొట్టుకుపోయిందని ఎస్సారెస్పీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని గ్రామానికి చెందిన బీసీ నేత మల్యాల సంజీవ్ ఆరోపించారు. ఎస్సారెస్పీ అధికారుల నిర్లక్ష్యంతోనే రైతు పంటకు నష్టం జరిగిందని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మల్యాల సంజీవ్ డిమాండ్ చేశారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందేసరికి ఎస్ ఆర్ ఎస్ పి నీటి ప్రవాహంతో వంట నష్టం జరిగిందన్నారు.



# జీడీకే-1 సీఎస్పీలో రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా..

## ఉద్యోగులను అభినందించిన జీఎం లలిత్..





**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి జీడీకే-1 సియస్‌పిలో 6 రేకులు బొగ్గు రవాణా చేసి సుమారు 24,068 టన్నుల బొగ్గు రవాణా చేశారు. మార్చి నెల రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకు గాను తేది: 28.03.2025 నాటికి 4,81,850 టన్నుల రవాణా చేసినందుకు ఆర్జీ.1 జిఎం డి.లలిత్‌కుమార్ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, ఇతర కార్మికులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా సమిష్టికృషితో అంకితభావంతో కలిసికట్టుగా పనిచేసి జీడికె-1 సియస్‌పికి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను సాధించాలని తెలిపారు.

## ఆస్తిపన్ను బకాయలపై ప్రభుత్వం ప్రకటించిన.. 90శాతం పెనాల్టీ మినహాయింపు..

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ..**

గోదావరిఖని, జనంసాక్షి: ఆస్తిపన్ను బకాయలపై ప్రభుత్వం ప్రకటించిన 90 శాతం పెనాల్టీ మినహాయింపు అవకాశం ఎక్కువ మంది ఉపయోగించుకోవడానికి వీలుగా సెలవు దినాలైన ఆది, సోమవారాల్లో నగర పాలక సంస్థ కార్యాలయంలో రుసుములు స్వీకరించే కౌంటర్లు యధాతథంగా పని చేస్తాయని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పన్ను వసూలు సిబ్బంది కూడా యధావిధిగా ఈ రెండు రోజులు సేవలందిస్తారని తెలిపారు. తొంబది శాతం పెనాల్టీ మాఫీ గడువు మార్చి 31తో ముగిసిపోనున్నందున బకాయదారులు త్వరపడి మిగిలిన రెండు రోజుల్లోపుగా ఆన్‌లైన్‌లో లేదా ఇంటి ముందుకు వచ్చే వార్డు అధికారి వద్ద లేదా నగర పాలక సంస్థ కార్యాలయంలో చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు..

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసిన (సీపీఆర్ఎంఎస్) కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం కింద సభ్యత్వం కొరకు దరఖాస్తు అందజేయడానికి గడువు తేదీ ఏప్రిల్ 15 వరకు పొడిగించినట్టు రామగుండం-1 ఏరియా పర్సనల్ విభాగాధిపతి డి.కిరణ్‌బాబు తెలిపారు. దీనికోసం సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా కోరారు. ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు రూ.60వేలు చెల్లించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పథకాల మీద ఎన్ఎస్ఎస్ సర్వే..

**- ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా..**

గోదావరిఖని, జనంసాక్షి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని ఎన్ఎస్ఎస్ యూనిట్-2, 3 ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంపు శనివారంతో 6వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల మీద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత సర్వే నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న పథకాలను వివరించడం, ఉపయోగించుకుంటున్నారో, లేదో తెలుసుకునే ప్రయత్నం చేయడం సంతోషంగా ఉందని ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ నరేష్, డాక్టర్ కిరణ్మయి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జి.సుబ్బారావు, డాక్టర్ సురేష్, డాక్టర్ అజయ్, సారయ్య, అరుణ, నాగమణి, అధిక సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.





# అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎస్సీ కమిషన్ చైర్మన్..

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణిలోని ఆర్జీ-వన్ జిఎం ఆఫీస్ ముందు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ (1630 /1982) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గంగారపు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, కొంకటి లక్ష్మీనారాయణ, లీలా దేవి, జిల్లా శంకర్ బాబు నాయక్ సందర్శించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ సింగరేణిలోని అన్ని ఏరియాల జిఎం కార్యాలయాల ముందు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని సిఎండికి సూచించామని అందుకు సింగరేణి ప్రధాన గుండెకాయ లాంటి ఆర్జీవన్ జిఎం కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించిన ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సహకరించిన స్థానిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. దళిత ఉద్యోగుల హక్కుల రక్షణకు అసోసియేషన్ అండగా ఉండాలని యాజమాన్యం సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం డి.లలిత్‌కుమార్, డిజిఎం కిరణ్‌కుమార్, అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పులి మోహన్, నాయకులు ఆరేపల్లి రాంచందర్, బడికెల కృష్ణ, దేవేందర్, అనిల్, గద్దం శంకర్, జనగామ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆర్జీ-1 కన్వీనర్‌గా హరీష్..

### జీఎంతో సమావేశమైన నాయకులు..



గోదావరిఖని, జనంసాక్షి: సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్140/2018, రామగుండం-1 ఏరియా కన్వీనర్‌గా సీనియర్ నాయకులు, 2వ గనిలో విధులు నిర్వహిస్తున్న ఆరేపల్లి హరీష్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం ఏరియా జిఎంతో జరిగిన సమావేశంలో సంఘం జనరల్ సెక్రెటరీ ఆంథోటి నాగేశ్వర్‌రావు కమిటీని పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కుల రక్షణకు ఎల్లప్పుడూ సభ్యులు కట్టుబడి పని చేయాలని సూచించారు. హక్కుల సాధనలో సంఘం సమస్యలు పరిష్కారంలో జిఎం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు ఎల్కతుర్తి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఇరువురాల శ్రీనివాస్, ఏరియా లైసెన్స్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, నాయకులు ఈర్ల రాజేష్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దం శంకర్, రాకేష్, రాజేష్, సంతోష్, శివ, బాలకిషన్, శరత్, సుభాష్, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ 2 వ మహా సభలను జయప్రదం చేయండి

సుల్తానాబాద్,మార్చి 29(జనంసాక్షి) : మే 5న, జరిగే జిల్లా బ్రాస్ బ్యాండ్, వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభలను జయప్రదం,చేయాలని ఉమ్మడి జిల్లా కార్యదర్శి సాహెబ్ హుస్సేన్ శనివారం సాహెబ్ హుస్సేన్ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ లో ముఖ్య అతిథి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, బి టౌన్ ప్రెసిడెంట్ పారుపల్లి గుణపతి , మండల బ్రాస్ బ్యాండ్ అధ్యక్షులు బూరుగు శ్రీకాంత్,కోశాధికారి గోపాల్,కార్యదర్శి జహంగిర్,జిల్లా ఉపాధ్యక్షులు లింగయ్య ,మల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు



**కోనరావుపేట(జనంసాక్షి):** కొనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మండలంలోని ముస్లింలకు రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్ చందనగిరి గోపాల్ మండల నాయకులు కరెడ్లరమేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి గ్రామ అధ్యక్షుడు మందాల లింబయ్య పౌల్ ఇతర నాయకులు పాల్గొన్నారు

## 30వ డివిజన్‌లో నిరుపేద ముస్లీం కుటుంబాలకు నిత్యవసర వస్తువులు..

**- ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు రాము..**

**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక 30వ డివిజన్‌లోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణుల 25 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పండుగ సామాగ్రి రాము చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెలకంటి రాము మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, ఆయన ఆదేశాలను సామాజిక బాధ్యతతో ఎవరికి సహాయం కావాలన్నా సైనికుడిలా ముందుండి సేవ చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు, బోడకుంట రజిత, బొంత వెంకటేష్, దాసరి దుర్గరాజ్, తదితరులు పాల్గొన్నారు.





# డిగ్రీ కళాశాలలో ముందస్తు యు'గాది సంబరాలు..

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా ఉగాది సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా విద్యార్థులందరికీ విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి వారు అనుకున్న ఆశయాలను కొత్తపుంతలు తొక్కుతూ, ఉత్సాహంతో ఎటువంటి ఒడిదుడుకులు ఎదురైనా వాటిని చేధిస్తూ లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని షడ్రుషుల సమ్మేళనం ఉగాది పచ్చడిని, దాని విశిష్టతను విద్యార్థులకు చక్కగా వివరించారు.తదనంతరం తెలుగు విభాగం వారు ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి ఉగాది పచ్చడి విశిష్టతను, పంచాంగ శ్రవణం వినిపించారు.కళాశాల విద్యార్థులందరూ విద్యలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, తెలుగు విభాగం అధ్యాపకులు సమత, అరుణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'ఖని'లో ట్రాన్స్‌జెండర్ల నిరసన..



**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ చిత్రపటాలకు ట్రాన్స్‌జెండర్స్ శనివారం పాలాభిషేకం చేశారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి శ్రీధర్‌బాబు, ట్రాన్స్‌జెండర్‌ల కోసం ప్రభుత్వం మాట్లాడుతుండగా బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రి హరీష్‌రావు, ప్రశాంత్‌రెడ్డి అవమానకరంగా ప్రవర్తించారని రామగుండం నియోజకవర్గ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ తీవ్రంగా నిరసించింది. వారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిచో బిఆర్ఎస్ నేతల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కవితమ్మ, అధ్యక్షులు ఇజ్జిరి కామేశ్వరి, నిషా, పింకీ, రజిని , నర్సమ్మ, వెన్నెల, కావ్య, దుర్గా, నీలిమ, తదితరులున్నారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..

గోదావరిఖని, జనంసాక్షి:
బ్యాంకాక్‌లో భూకంప ప్రమాదంలో రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలి-రాజ్‌ఠాకూర్, కూతురు, కుమారులు, ముక్కోటి దేవుళ్ల ఆశీర్వాద బలంతో రామగుండం ప్రజల ఆశీస్సులతో క్షేమంగా ప్రమాదభారి నుండి బయట



పడ్డందుకు ఆ దేవుళ్లకు కృతజ్ఞతగా శనివారం స్థానిక రామాలయంలో సీతారామ చంద్రులకు, ఆంజనేయస్వామికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.అలాగే శివాలయంలో స్వామివారికి అభిషేకం చేసి బిల్వార్చన చేశారు. రామగుండం మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, మాజీ కార్పొరేటర్ ఉమాదేవి-సాంబమూర్తి, జ్యోతి, రజిత, శంకరక్క, అనసూయ, సంధ్య, స్వప్న, లీలావతి, గౌరీదేవి, స్వప్న, వనిత, అధిక మహిళలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

రామగుండం, జనంసాక్షి:
అంతర్గాం మండలంలోని ఆకనపల్లి గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ ఆదేశాలతో. ఈజీఎస్ నిధులు రూ 4లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శనివారం.కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు మండలాల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్. కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు గాదె సుధాకర్ తెలిపాడు.కాగా గడిచిన ఏడాది కాలంలో. డెవలప్ ఫండ్ నిధులు రా 3లక్షల 60వేయిలతో నాలాలు.50 లక్షలతో పోచమ్మ ఆలయం నుండి పెద్దరాపు సీసీ రోడ్డు. రూ 15 లక్షలతో స్మశానా వాటిక



సీసీ రోడ్డు. రూ 7.50లక్షలతో మిషన్ భగీరథ పనులతో పాటు పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు అయన తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నమ్మన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి రాజ్ కుమార్. మంతెన రాజయ్య. ఐలవేణి అనసూర్య. లక్ష్మి. పిట్టల మంజుల. గంగాదరి శ్రీనివాస్ మంతెన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఏరియా హాస్పిటల్ ఇంచార్జీగా మహేష్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
గుర్తింపు సంఘం (ఏఐటియుసి) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ-వన్ ఏరియా హాస్పిటల్ ఇంచార్జీగా బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్‌ను నియమించారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం జరిగిన ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శుల సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష,



కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య ముఖ్యఅతిథులుగా హాజరై అతని నియామా కాన్నీ నిర్ణయించారని వారు తెలిపారు. మాదన మహేష్ ఆర్జీ-వన్ ఓసిపి-5లో హెచ్ ఇ.ఎం.ఎం.గా విధులు నిర్వహిస్తూ, ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచి కమిటీకి ఉపాధ్యక్షులుగా కూడా బాధ్యతలు నిర్వహి స్తున్నారని వారు తెలిపారు.మాదన మహేష్ ఆర్జీ-వన్ ఏరియాలోని కార్మికులకు సంబంధించిన హాస్పిటల్‌కి చెందిన పలు సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఏఐటియుసి ఆర్జీ-వన్ బ్రాంచికి అనుసంధానంగా ఉంటాడని వారు పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భవ దినోత్సవం

తాడ్వాయి ( జనం సాక్షి)
తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భవ దినోత్సవం. సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు దేమే కమ్మరి రాజు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి



విగ్రహానికి పూలమాలవేసి జండా ఎగరవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది తదుపరి పండ్ల పంపిణీ చేయడం జరిగింది తెలుగు ప్రజలకు రాజకీయ సామాజిక ఆర్థిక అంశాలలో ముందుకు తీసుకెళ్లి తెలుగు ప్రజలను చైతన్యపరిచిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఆయనను మన తెలుగు ప్రజలు ఎక్కడున్నా గుర్తుంచుకునే విధంగా తెలుగు ప్రజలను ముందుకు తీసుకెళ్లిన నాయకుడు రామారావు గారు ఆయన పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప నాయకుడు కూడు గూడు గుడ్డ అనే గొప్ప నినాదంతో తెలుగు ప్రజలకు ఎనలేని సేవ చేసిన నాయకుడు ఈ ఉగాది నుండి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తో ముందుకెళ్లి గ్రామ మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయిలో పుంజుకుంటుందని రానున్న రోజులు తెలుగుదేశం పార్టీకే ప్రజలు పట్టం కడతారని ఇక నుండి రాష్ట్ర ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతామని ప్రభుత్వాన్ని ప్రజల గురించి నిలదీస్తామని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కుర్మ దత్తయ్య గంగారెడ్డి కమ్మరి నర్సింలు నాగభూషణం కమ్మరి రాజేష్ రాజారెడ్డి రాజయ్య తెనుగు నర్సింలు బాలయ్య సాయిలు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి

### మిషన్ భగీరథ తో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందించిన ఘనత కేసిఆర్ ది

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్, మార్చి 29 ( జనం సాక్షి) :**
ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.